


# విభారె
## తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్ B.A.L.L.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 14 డిసెంబరు 2021 సంపుటి : 03 సంచిక : 111 పేజీలు : 4 వెల : రూ 3-00


# ఆరోగ్యశ్రీ సేవలకు ప్రత్యేక యాప్: సీఎం జగన్

### వైద్య, ఆరోగ్య శాఖపై సీఎం జగన్ సమీక్ష



తాడేపల్లి: వీలైనంత త్వరగా వ్యాక్సినేషన్ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. కేంద్రంతో సమన్వయం చేసుకుని జనవరిలోగా నిర్దేశించిన వయస్సుల వారందరికీ డబుల్ డోస్‌లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యాక్సినేషన్‌ను త్వరగా పూర్తి చేయడమే కోవిడ్ నివారణకు పరిష్కారమని సీఎం అన్నారు. వైద్య ఆరోగ్య శాఖపై తాడేపల్లిలోని తాన క్యాంప్ కార్యాలయంలో ఆయన సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం ఆళ్ల నాని, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఎయిర్‌పోర్టుల్లో ఆర్టీపీసీఆర్ పరీక్షలు చేస్తున్నామని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ఒమిక్రాన్ నేపథ్యంలో ఆంక్షలు విధించామన్నారు. మరో వారం రోజుల్లో జీన్ సీక్వెన్సింగ్ ల్యాబ్ ఏర్పాటు చేస్తామన్నారు. ఫీవర్ సర్వే కంటిన్యూ చేస్తామని అధికారులు తెలిపారు. ప్రభుత్వాసుపత్రుల్లో ఈనెలాఖరు నాటికి 144 పీఎస్‌ఏ ప్లాంట్లు అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు.?విలేజ్, అర్బన్ క్లినిక్స్ నిర్మాణం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాడు? నేడు పనుల ప్రగతిని సమీక్షించిన సీఎంనాడు నేడు కింద చేపడుతున్న ఏ కార్యక్రమమైనా గతానికీ, ఇప్పటికీ తేడా స్పష్టంగా కనిపించాలి: సీఎంగతంలో ఎలా ఉండేది? ఇప్పుడు ఎలా ఉందో.. ఫొటోగ్రాఫ్‌లను చూపాలి: సీఎంకొత్త మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సీఎం ఆదేశంఎప్పటికప్పుడు సమీక్షచేసుకుంటూ పనులు జోరుగా నడిపించాలన్న సీఎంఆరోగ్య శ్రీ సేవలు ఏ ఆస్పత్రిలో దొరుకుతాయనే విషయమై అందరికీ అవగాహన కల్పించాలిగ్రామ సచివాలయాల్లో దీనికి సంబంధించిన హోర్డింగ్స్ పెట్టాలిఆరోగ్య శ్రీ సేవలందాలంటే ఎక్కడకు వెళ్లాలన్నదానిపై వారికి అందుబాటులో సమాచారం ఉండాలివిలేజ్ క్లినిక్స్ అనేది రిఫరల్ పాయింటల్ కావాలివిలేజ్ క్లినిక్స అందుబాటులోకి వచ్చేంతవరకూ గ్రామ సచివాలయంలో ఏఎన్ఎం ఈ బాధ్యత తీసుకోవాలిఏ ఆస్పత్రికి వెళ్లాలి, ఎక్కడ ఆరోగ్య శ్రీ సేవలు చేయించుకోవాలన్నదానిపై వారికి సరైన సమాచారం, మార్గదర్శకత్వం ఇవ్వాలి108 ఆస్పత్రుల్లో కూడా ఇలాంటి సమాచారం ఉండాలిఇలాంటి సేవలకు కూడా 104ను డెవలప్ చేయాలిఆరోగ్య శ్రీలో రిఫరెల్ అన్నది చాలా కీలకమైన విషయంఇది పథకాన్ని మరింత బలోపేతం చేస్తుందిఅధికారులు దీనిపై దృష్టిపెట్టాలిక్యాన్సర్ రోగులకు సూపర్‌స్పెషాల్టీ సేవలు అందాలి: సీఎంమూడు ప్రాంతాల్లో కనీసం మూడు స్పెషాల్టీ ఆస్పత్రులు ఉండాలి: సీఎందీనివల్ల ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం రోగులకు ఉండదుఅంతేకాకుండా క్యాన్సర్ రోగులకు చికిత్సలు పూర్తిస్థాయిలో ఆరోగ్య శ్రీ కిందసేవలు అందాలికొత్తగా తీసుకు వస్తున్న 16 మెడికల్‌కాలేజీల్లో సూపర్ స్పెషాల్టీ సేవలు అందుతాయిఅవి కాకుండా క్యాన్సర్ చికిత్సకోసం మరో మూడు సూపర్ స్పెషాల్టీ సేవలు అందాలివీటితో పాటు ఇదివరకే చెప్పిన విధంగా చిన్నపిల్లల కోసం ప్రత్యేకంగా మూడు ఆస్పత్రులను తీసుకు వస్తున్నాం:ఆస్పత్రుల్లో పెట్టిన ఆరోగ్య మిత్ర వ్యవస్థను బలోపేతం చేయాలిరోగులకు సమర్థవంతంగా సేవలు అందేలా వ్యవస్థ అందాలి108, 104 వాహనాలు అత్యంత సమర్థవంతంగా ఉండాలని సీఎం ఆదేశంనిర్వహణలో ఎలాంటి లోపాలకు తావు ఉండకూడదన్న సీఎంరోగులకు సమర్థవంతంగా సేవలు అందించడంలో వాహనాల నిర్వహణ కీలకమన్న సీఎంజిల్లాను ఒక యూనిట్‌గా తీసుకుని బఫర్ వెహికల్స్ పెట్టుకుని, ఎప్పటికప్పుడు వాహనాలను మెయింటినెన్స్ చేయాలన్న సీఎంఆరోగ్య ఆసరా కింద డిశ్చార్జి అయిన రోజునుంచే వారికి డబ్బు అందాలంటూ పునరుద్ఘాటించిన సీఎం.విశాఖపట్నంలో కొత్త ఎంఐఆర్ఐ, కాకినాడలో ఎంఐఆర్ఐ, కాథ్ ల్యాబ్, కర్నూలులో క్యాథ్‌ల్యాబ్‌పపాడేరు, అరుకుల్లో అనస్తీషియా, ఆప్థాలమిక్ మరియు ఈఎన్‌టీ ఏర్పాటుకు సీఎం గ్రీన్‌సిగ్నల్‌దాదాపు రూ. 37.03 కోట్లు ఖర్చుచేయనున్న ప్రభుత్వంసమర్థవంతంగా ఆరోగ్య శ్రీ సేవలకు ప్రత్యేక యాప్‌ఇందులో సందేహాలను నివృత్తిచేసే ఏర్పాటూ ఉండాలన్న సీఎంయాప్‌ను ఆరోగ్య మిత్రలకు ఇవ్వనున్న ఆరోగ్య శ్రీ ట్రస్ట్‌వారికి సెల్‌ఫోన్లు సమకూర్చేందుకు సీఎం గ్రీన్‌సిగ్నల్‌విలేజ్ క్లినిక్స్ ద్వారా ఎప్పటికప్పుడు గాలి, నీరు, పరిసరాల పరిస్థితులపైన నిరంతరం నివేదికలు రావాలన్న సీఎం

# కార్మికులపై ప్రధాని మోదీ పూల వర్షం..

### వారిని సన్మానించి, లంచ్ చేసి





వారణాసి : కాశీ విశ్వనాథ ఆలయ కారిడార్ నిర్మాణ రంగ కార్మికులపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ పూల వర్షం కురిపించారు. కారిడార్ నిర్మాణంలో పాల్గొన్న వారిపై పూలు చల్లి సన్మానించారు. ప్రతి ఒక్క కార్మికుడిపై పూలు చల్లేందుకు ఆ ప్రాంగణమంతా తిరిగారు. ఈ సందర్భంగా కొంతమంది కార్మికులను మోదీ ఆప్యాయంగా పలకరించి, ముచ్చటించారు. కారిడార్ నిర్మాణ పనుల్లో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వారితో గ్రూప్‌ఫోటో దిగారు. కొద్దిసేపు ముచ్చటించి వారితో లంచ్ కూడా చేశారు. కాగా ప్రఖ్యాత పుణ్యక్షేత్రం ఉత్తర ప్రదేశ్‌లోని వారణాసిలో సోమవారం ప్రధాని మోదీ కాశీ విశ్వనాథ్ కారిడార్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. ఈ కారిడార్‌ను జాతికి అంకితం చేశారు. కాశీ విశ్వనాథుడి మందిరం, కాల భైరవేశ్వరుడి ఆలయాన్ని ఆధునికీకరించడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టింది. దీని నిర్మాణ వ్యయం 339 కోట్ల రూపాయల పైమాటే. ఈ కార్యక్రమం కంటే ముందు కాశీ విశ్వనాథుడికి ప్రధాని మోదీ జలాభిషేకం చేశారు. గంగా నదిలో పుణ్య స్నానం చేసి.. ఆ నది జలంతో విశ్వనాథుడి వద్దకు వెళ్లి అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు శాస్త్రోక్తంగా రుద్రాభిషేకం నిర్వహించారువారణాసి ఎంపీగా.. కాశీ విశ్వనాథ్? కారిడార్ పనులకు 2019 మార్చి 8న మోదీ శంకుస్థాపన చేయగా, రూ.339 కోట్లతో పూర్తయిన కాశీ విశ్వనాథ్? కారిడార్ తొలి దశ పనులను ఇవాళ మోదీ ప్రారంభించారు. కాశీ విశ్వనాథ్ ధామ్ ప్రాజెక్టు కేవలం భవనాల నిర్మాణం కాదని.. భారత సనాతన సంస్కృతికి, సంప్రదాయాలకు ప్రతీక అని మోదీ అన్నారు.

# ఏపీ సీఎం జగన్‌కు తెలంగాణ హైకోర్టు నోటీసులు




హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. జగన్ బెయిల్ రద్దు పిటిషన్‌పై సోమవారం హైకోర్టులో విచారణ జరిగింది. జగన్ బెయిల్ రద్దు చేయాలని కోరుతూ ఇప్పటికే ఎంపీ రఘురామకృష్ణంరాజు హైకోర్టును ఆశ్రయించారు. ఆదాయానికి మించి ఆస్తుల కేసులో జగన్‌పై 11 చార్జ్‌షీట్లు ఉన్నాయని రఘురామ తరపున న్యాయవాది కోర్టుకి తెలిపారు. బెయిల్ రద్దు చేసి 11 చార్జ్‌షీట్లను విచారించాలని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. కాగా జగన్ బెయిల్ రద్దు పిటిషన్‌ను సీబీఐ కోర్టు కొట్టి వేయడంతో రఘురామ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై ఇవాళ విచారణ జరిపిన హైకోర్టు బెయిల్ రద్దు పిటిషన్‌పై ఏపీ సీఎం జగన్‌కు నోటీసులు జారీ చేస్తూ.. తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా వేసింది.

# జస్టిస్ చంద్రు వ్యాఖ్యలపై ఏపీ చీఫ్ జస్టిస్ అసహనం




అమరావతి: జస్టిస్ చంద్రు వ్యాఖ్యలపై ఏపీ చీఫ్ జస్టిస్ అసహనం వ్యక్తం చేశారు. కొంతమంది జుడీషియల్ సెలెబ్రిటీలు లైమ్‌లైట్‌లో ఉండేందుకు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని, అలాంటి లైట్స్‌ని ఆపేస్తామన్నారు. తాము మనుషుల మేనని... కొన్ని తప్పులు జరుగుతుంటాయని వ్యాఖ్యానించారు. హ్యూమన్ రైట్స్ డేని అడ్రస్ చేయడానికి వచ్చిన ఆయన దాని గురించి మాట్లాడితే బాగుండేదన్నారు. తాము పరిధి దాటి మాట్లాడామనడం సరికాదని ఏపీ సీజే వ్యాఖ్యానించారు.

# పార్లమెంట్ పై దాడికి ఇరవై ఏళ్లు

### అమరవీరులకు నివాళులర్పించిన రాష్ట్రపతి

న్యూఢిల్లీ భారత పార్లమెంట్ పై ఉగ్రదాడి జరిగి సరిగ్గా ఇరవై ఏళ్లయింది. 2001 డిసెంబరు 13న పార్లమెంటుపై జరిగిన ఉగ్ర దాడిలో ప్రాణాలర్పించిన భద్రతా సిబ్బందికి రాష్ట్రపతి కోవింద్ తో పాటు కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ నివాళులర్పించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలిచే భారత పార్లమెంట్పై ఉగ్రదాడిని నిలువరించి, తమ ప్రాణాలను అర్పించిన వీరుల అత్యున్నత త్యాగానికి దేశం ఎప్పుడూ కృతజ్ఞతతో ఉంటుందని రాష్ట్రపతి అన్నారు. '2001లో సరిగ్గా ఇదేరోజున ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి ప్రతీకగా నిలిచే పార్లమెంటుపై జరిగిన ఉగ్రవాద దాడికి ఎదురొడ్డి నిలిచి తమ ప్రాణాలను అర్పించిన భద్రతా సిబ్బందికి నివాళులర్పిస్తున్నాను. వారి అత్యున్నత త్యాగానికి దేశం ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటుంది' అని రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ట్వీట్ చేశారు.



# ఒమిక్రాన్ చాలా ప్రమాదకారి.. కానీ డేటా లేదు: ప్రపంచ ఆరోగ్య సంస్థ




ఒమిక్రాన్ వేరియంట్ చాలా ప్రమాదకారి అని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) హెచ్చరించింది. ప్రపంచ వ్యాప్తంగా దీనికి చాలా హై రిస్క్ ఉందని ఈ సంస్థ అభిప్రాయపడింది. ఇది వ్యాక్సిన్ రక్షణ నుంచి తప్పించుకుంటుందనడానికి కొన్ని ఆధారాలు కనిపిస్తున్నాయని, కాబట్టి దీని తీవ్రత చాలా ఎక్కువగా ఉండే అవకాశం ఉందని చెప్పింది. అయితే ఈ వేరియంట్ తీవ్రతను అంచనా వేయడానికి సరిపోయే డేటా లేదని పేర్కొంది. ప్రాథమిక పరిశోధన ప్రకారం, ఇన్‌ఫెక్షన్ పెరగకుండా ఉంచే ఇమ్యూనిటీ వ్యవస్థ నుంచి ఈ వేరియంట్ తప్పించుకుంటోందని, అదే సమయంలో చాలా వేగంగా వ్యాప్తి చెందే లక్షణాలు కనబడుతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది.

# మొత్తం డిమాండ్లను పరిష్కరించేంతవరకూ వెనక్కితగ్గేది లేదు

### ఏపి ప్రభుత్వ ఉద్యోగులు




అమరావతి డిసెంబర్ 13 తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు పోరుబాట పట్టారు. తమ 71 డిమాండ్లను ప్రభుత్వం తీర్చేవరకూ ఉద్యమం సాగుతుందని అంటున్నారు. పీఆర్సీ ప్రకటనతో పాటు పీఆర్సీ నివేదిక ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాల పెంపు కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ సీపీఎస్ రద్దు హెల్త్ కార్డు తదితర సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగులు కొంత కాలం నుంచి డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. పీఆర్సీ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమానికి సిద్ధమైన ప్రభుత్వ ఉద్యోగులకు ఈ నెల 3న సీఎం జగన్ గుడ్న్యూస్ చెప్పారు. పదిరోజుల్లో పీఆర్సీ ప్రకటిస్తామన్నారు. తిరుపతిలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలిస్తున్న ఆయన ఈ మేరకు ప్రకటన చేశారు. కానీ ముఖ్యమంత్రి చెప్పిన గడువుకు మరొక్క రోజు మాత్రమే మిగిలి ఉన్నప్పటికీ పీఆర్సీ ప్రకటన దిశగా ఎలాంటి కసరత్తులు జరగడం లేదని తెలుస్తోంది. దీంతో ఈ నెల 7 నుంచే తమ డిమాండ్ల సాధన కోసం ఆందోళనలు చేస్తున్న ఉద్యోగులు పీఆర్సీ విషయంలో ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు. తెలంగాణలో 30 శాతం ఫిట్మెంట్ ప్రకటించారని ఏపీలో కూడా అంతకు తగ్గకుండా చూడాలని ఏపీ ఉద్యోగ సంఘాల నేత బండి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ నెల గడిస్తే మరో డీఏ వస్తుందని.. మొత్తం పెండింగ్లో ఉన్న 8 డీఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని శ్రీనివాస రావు అన్నారు. పీఆర్సీ నివేదికపై ప్రభుత్వానికి ఉద్యోగులకు మధ్య కొద్ది రోజులుగా చర్చలు సాగుతున్నాయి. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించడం లేదని అసంతృప్తితో ఉద్యోగ సంఘాల నేతలు ధర్నాకు దిగారు. పీఆర్సీపై గత నెలాఖరు లోపు స్పష్టమైన ప్రకటన చేయకుంటే ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని కూడా హెచ్చరించారు. ఈ నేపథ్యంలో జగన్ ప్రకటన వారికి ఊరటనిచ్చింది. కానీ తమ మొత్తం డిమాండ్లను పరిష్కరించేంతవరకూ వెనక్కితగ్గబోమని ఉద్యోగులు పట్టుబట్టి కూర్చున్నారు. తాము ఇచ్చిన 71 డిమాండ్లలో ప్రధానమైన పీఆర్సీ సీపీఎస్ రద్దు కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ వంటి సమస్యలను ఎలా పరిష్కారిస్తారోచెప్పాలని వాళ్లు డిమాండ్ చేస్తున్నారు.

# టాప్ 20లో రెండు జిల్లాలు..

### ఎగుమతుల్లో మరో మెట్టు ఎక్కిన ఏపీ

అమరావతి: జిల్లా కేంద్రంగా ఎగుమతులను ప్రోత్సహించే విధంగా ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ట్ ఎక్స్‌పోర్ట్ హబ్స్ సత్ఫలితాలిస్తున్నాయి. గత ఆర్థిక సంవత్సరం ఎగుమతుల్లో భారీ వృద్ధి నమోదు చేయడం ద్వారా ఏడో స్థానం నుంచి నాలుగో స్థానానికి చేరుకుని రికార్డు సృష్టించిన ఆంధ్రప్రదేశ్ ఈ ఏడాది టాప్?20 జిల్లాల జాబితాలో రెండు స్థానాలను కైవసం చేసుకుంది. తాజాగా డైరక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డీజీఎఫ్‌టీ) విడుదల చేసిన గణాంకాల ప్రకారం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఆరునెలల్లో (ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు) అత్యధికంగా ఎగుమతులు చేసిన 20 జిల్లాల జాబితాలో విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాలు చోటు దక్కించుకున్నాయి. విశాఖ జిల్లా రూ.20,662.5 కోట్ల (275.50 కోట్ల డాలర్ల) విలువైన వాణిజ్య ఎగుమతులతో 14వ స్థానంలో నిలిచింది. తూర్పుగోదావరి జిల్లా రూ.18,204.15 కోట్ల (242.72 కోట్ల డాలర్ల) విలువైన ఎగుమతులతో 18వ స్థానంలో నిలిచింది. విశాఖ జిల్లా నుంచి జరిగిన ఎగుమతుల్లో ఇంజనీరింగ్ గూడ్స్ (92.06 కోట్ల డాలర్లు), రసాయనాలు (57.21 కోట్ల డాలర్లు), ఫార్మాస్యూటికల్స్ (18.81 కోట్ల డాలర్లు), ప్లాస్టిక్ అండ్ లినోలియం ఐదు స్థానాల్లో ఉన్నాయి. తూర్పుగోదావరి జిల్లా నుంచి ఎగుమతి జరిగిన వాటిలో ఇంజనీరింగ్ గూడ్స్ (149.51 కోట్ల డాలర్లు), సముద్ర ఉత్పత్తులు (34.28 కోట్ల డాలర్లు), బియ్యం (30.57 కోట్ల డాలర్లు), ఎలక్ట్రానిక్ గూడ్స్ (4.01 కోట్ల డాలర్లు), మాంసం? పాలు? గుడ్లు (1.30 కోట్ల డాలర్లు) మొదటి ఐదు స్థానాల్లో నిలిచాయి. గత సంవత్సరం రాష్ట్రం నుంచి రూ.1,22,640 కోట్ల విలువైన ఎగుమతులు జరిగాయి. 2030 నాటికి



రూ.2,46,010 కోట్ల విలువైన ఎగుమతులు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించుకుంది. ఇందుకోసం ఇటీవల జరిగిన వాణిజ్య ఉత్సవ్ సందర్భంగా జిల్లాల వారీ కీలక ఉత్పత్తులను గుర్తించి ఎగుమతులను ప్రోత్సహించే విధంగా కార్యాచరణ ప్రణాళికను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసిన సంగతి తెలిసిందే. జిల్లాను ఒక ఎక్స్‌పోర్ట్ హబ్‌గా చేసి అక్కడి ఎగుమతులకు సంబంధించిన అన్ని సేవలందించే విధంగా ప్రతి జిల్లాలో ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ సెల్ ఏర్పాటు చేసినట్లు పరిశ్రమలశాఖ జాయింట్ డైరెక్టర్ జి.ఎస్.రావు రావు తెలిపారు. ప్రతి నుంచి ఎగుమతి అవకాశాలున్న ఐదు, ఆరురకాల ఉత్పత్తులను ఎంపికచేసి వాటిని ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా ఎగుమతులకు సంబంధించిన సమాచారంతో మ్యాగ్‌జైన్లు, కొను గోళు ?అమ్మకందారులతో ఎప్పటికప్పుడు నిర్వహిస్తున్న సమావేశాలు సత్ఫలితాలిస్తున్నాయని తెలిపారు.

# మిస్ యూనివర్స్ కిరీటాన్ని సొంతం చేసుకున్న భారత యువతి

న్యూఢిల్లీ డిసెంబర్ 13 మిస్ యూనివర్స్ కిరీటాన్ని భారత యువతి సొంతం చేసుకున్నది. ఇజ్రాయెల్‌లో జరుగుతున్న 70వ మిస్ యూనివర్స్-2021 పోటీల్లో పంజాబ్‌కు చెందిన 21 ఏండ్ల హర్నాజ్ కౌర్ సంధు టైటిల్‌ను గెలుపొందింది. దీంతో 21 ఏండ్ల తర్వాత భారత్‌కు మిస్ యూనివర్స్ కిరీటం దక్కినట్లయింది. మొదటిసారిగా 1994లో సుస్మితా సేన్ విశ్వ సుందరి కిరీటాన్ని ధరించింది. తర్వాత 2000 సంవత్సరంలో లారాదత్తా ఈ టైటిల్‌ను సొంతం చేసుకున్నది. మళ్లీ సరిగ్గా 21 ఏండ్ల తర్వాత అందులోనూ 2021లో 21 ఏండ్ల హర్నాజ్ సంధుకు ఈ కిరీటం దక్కడం విశేషం.



# సంపాదకీయం

మంగళవారం 14 డిసెంబరు 2021

## లింగ నిష్పత్తిలో భారీ మార్పులు.. దేనికి సంకేతం

భారతదేశంలోని ప్రధాన సమస్యలలో లింగవివక్ష ఒకటి. లింగ వివక్ష అనాదిగా దేశంలో కొనసాగుతూనే ఉంది. ఇది కేవలం భారతదేశానికే పరిమితం కాదు, ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాల్లో ఉంది. దీనిని అరికట్టేందుకు లింగ భేదం లేకుండా అన్ని వర్గాలకు సమానావకాశాలు కల్పించేలా ఐక్యరాజ్య సమితి విధించిన 17 సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో లింగ సమానత్వ సాధన 5 వ లక్ష్యంగా విధించారు. తదనుగుణంగా లింగ సమానత్వం సాధన దిశగా ప్రపంచమంతా పరుగులు తీస్తున్నది. లింగ సమానత్వపు సాధనలో లింగ నిష్పత్తి ఒక ప్రధానమైన అంశం. దేశంలో గత 12 జనాభా గణాంకాలను పరిశీలిస్తే భారతదేశంలో లింగ నిష్పత్తి క్రమంగా పడిపోయింది. గత రెండు గణాంకాల్లో స్వల్పంగా వృద్ధిలోకి వచ్చింది. 1901లో 972 గా ఉన్న లింగ నిష్పత్తి 2011 కి వచ్చేసరికి 940 కి పడిపోయింది. లింగ నిష్పత్తి ఇలా పడిపోవడం లింగ అసమానతకు నిదర్శనం.మహిళా సాధికారతలో ఆర్థిక స్వాతంత్ర్యం కూడా అతి ప్రధానమైనదే. ఆ అంశంలో దేశం ఇంకా వెనుకబడే ఉంది. ఉపాధి కల్పనలోనూ మహిళలు వివక్షను ఎదుర్కొంటున్నారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్యంలో నేటికీ సమాన పనికి సమాన వేతనం నేటికీ అమలు కావడం లేదు. ఆరోగ్యపరమైన అంశంలోనూ స్పష్టంగా మహిళల వెనుకబాటు కనబడుతున్నది. ప్రతి ఇద్దరిలో ఒకరు ఐరన్ లోపం, రక్తహీనతతో బాధపడుతున్నారు. అధిక సంఖ్యలో మహిళలు పౌష్టికాహార లోపానికి గురవుతున్నారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో లింగ సమానత్వాన్ని సాధించడానికి ప్రభుత్వాలు మరింత ప్రణాళికా బద్ధంగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. లింగనిష్పత్తి పెరుగుదల దేశంలో బాలికల పట్ల ధోరణి మారుతుంది అనడానికి ఒక మంచి సంకేతమే.పుత్రుడు అంటే పున్నామ నరకం నుండి రక్షించేవాడు అనే ధోరణి తల్లిదండ్రుల్లో బలీయంగా నాటుకుపోయింది.పైగా వివాహం తర్వాత ఆడపిల్లలు తమతో ఉండరనే భావనతో బాలికల పట్ల పెద్దగా ఆసక్తి చూపలేదు. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన తర్వాత ఆడపిల్ల అని తెలియగానే భ్రూణహత్యలు, శిశుహత్యలు అధికమయ్యాయి. అన్ని వర్గాలు, మతాలు, కులాలలోనూ ఈ విధానం కొనసాగింది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాలలో పుత్ర వాత్సల్యం అధికంగా ఉండి ఆడపిల్లలు నిరాదరణకు గురయ్యారు అనేది వాస్తవం. అయితే కాలానుగుణంగా ప్రజల ఆలోచనల్లోనూ మార్పులు సంభవిస్తున్నాయి. ఆలోచనా ధోరణి మార్చుకుంటూ ఇప్పుడిప్పుడే బయట పడుతున్నారు. తాజాగా ఐదవ జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ఎఫ్‌హెచ్ఎస్ -5) వెలువరించిన గణాంకాల ప్రకారం భారతదేశం లింగనిష్పత్తిలో గణనీయమైన వృద్ధిరేటు నమోదు చేసింది. మహిళల జనాభా పురుషులను దాటి 1020కి చేరింది. అంచనాలను పటాపంచలు చేస్తూ పట్టణ ప్రాంతాలలో లింగ నిష్పత్తి ఇంకా వెయ్యి తక్కువగానే ఉండగా, గ్రామీణ ప్రాంతాలు మెరుగైన లింగ నిష్పత్తిని నమోదు చేయడం ఒక విప్లవాత్మకమైన మార్పు. ప్రభుత్వాలు అమలు పరుస్తున్న బేటీ బచావో -బేటీ పడావో, బంగారుతల్లి వంటి కార్యక్రమాలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. ఈ గణాంకాలు దేశంలో లింగ సమానత్వం సాధనలో నూతన ఆశలు రేకెత్తిస్తున్నాయి.నిజానికి గత దశాబ్ద కాలంగా భారతదేశంలో లింగ నిష్పత్తిలో పెరుగుదల స్పష్టంగా కనిపిస్తుంది. 2011 జనాభా లెక్కల్లో 940 నుండి 2014- 15లో నిర్వహించిన జాతీయ కుటుంబ, ఆరోగ్య సర్వే (ఎన్ఎఫ్‌హెచ్ఎస్ -4)లో లింగనిష్పత్తి 991కి పెరిగింది. తాజాగా ఎన్ఎఫ్‌హెచ్ఎస్ 5లో 1020కి చేరుకుంది. ప్రపంచంలో అభివృద్ధి చెందిన అమెరికా, బ్రెజిల్, రష్యా, జపాన్ వంటి దేశాలలో ఈ సంఖ్య ఎప్పుడో 1000 దాటింది.అత్యధిక జనాభా కలిగిన దేశంగా గత కొద్ది సంవత్సరాలుగా కుటుంబ నియంత్రణ పక్కాగా అమలు పరుస్తున్న చైనాలో మాత్రం లింగ నిష్పత్తి ఇంకా తక్కువగానే నమోదయింది. అయితే ఇక్కడ కేవలం లింగ నిష్పత్తి పెరిగినంత మాత్రాన లింగ సమానత్వం సాధన దిశగా సాగుతున్నాం అనగలమా అనేది ఆలోచించాల్సిన ప్రశ్నే. సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాలలో నేటికీ మహిళల పట్ల వివక్ష కొనసాగుతూనే ఉంది. గత ఏప్రిల్లో వెలువడిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం 156 దేశాలపై జరిపిన అధ్యయనంలో గ్లోబల్ జండర్ గ్యాప్ ఇండెక్స్ గణాంకాలలో భారతదేశం 146 స్థానంలో నిలవడం లింగ సమానత్వంలో మనం ఎంతగా వెనుకబడి ఉన్నామో అర్థం అవుతుంది.కేవలం 22 శాతం మంది మహిళలు మాత్రమే రాజకీయ రంగంలో అవకాశాలు పొందుతున్నారు. స్థానిక సంస్థలలో 50 శాతం రిజర్వేషన్లు మహిళలకు కల్పించినా పెద్దగా ఉపయోగకరంగా లేవు. వారు ప్రాతినిధ్యం వహిస్తున్న చాలా చోట్ల నిర్ణయాధికారం కుటుంబ సభ్యులదే ఉంటున్నది. ప్రపంచ వ్యాప్తంగా మహిళలకు రాజకీయ రంగంలో అవకాశాలు కల్పిస్తున్న దేశాలలో భారతదేశం 51వ స్థానంలో నిలిచింది. లింగ సమానత్వంలో మరొక ప్రధానమైన అంశం విద్యారంగం. ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో 4వ లక్ష్యంగా అందరికీ నాణ్యమైన విద్యను గుర్తించారు.భారతదేశంలో స్త్రీలు చదువుకోవడం నిషేధించిన కాలంలో లింగవివక్షకు వ్యతిరేకంగా పూలే దంపతులు, రనడే, అంబేద్కర్, సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ వంటి సామాజిక ఉద్యమకారులు మహిళల విద్యకై ఉద్యమించారు. ఫలితంగా దేశంలో విద్యావకాశాలు మెరుగుపడ్డాయి.కానీ నేటికీ విద్యారంగంలో దేశంలో లింగవివక్ష స్పష్టంగా కనిపిస్తున్నది. గ్లోబల్ జండర్ గ్యాప్ ఇండెక్స్‌లో ఈ రంగంలో దేశం 114 వ స్థానంలో నిలిచింది. తాజా ఎన్ఎఫ్‌హెచ్ఎస్ -5 సర్వేలోనూ ఇదే విషయం వెల్లడైందిబాలికల అక్షరాస్యత శాతం క్రమంగా పెరుగుతున్నప్పటికీ ఉన్నత విద్యకు వచ్చేసరికి ఆ సంఖ్య తగ్గుతోంది. గ్రామీణ ప్రాంతాలలో ఈ సంఖ్య మరింత తక్కువగా ఉంది. కేవలం 33.7 శాతం మంది మాత్రమే పదవ తరగతి దాటి చదువుతున్నారు. విద్య అవకాశాలు గణనీయంగా మెరుగుపడిన ప్రస్తుత తరుణంలోనూ మహిళ విద్యార్థుల శాతం పడిపోవడం ఆశ్చర్యమే. యునైటెడ్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్ ప్లస్ 2019-20 గణాంకాల ప్రకారం ప్రాథమిక స్థాయిలో సగటు విద్యార్థి నమోదు నిష్పత్తి 97.8 నుండి స్థాయికి వచ్చేసరికి 51.4 శాతానికి పడిపోతుంది. ఇక్కడ సానుకూలమైన అంశం ఏంటంటే 2019- 20 అఖిల భారత ఉన్నత విద్యసర్వే గణాంకాల ప్రకారం ఉన్నత విద్యలో బాలుర శాతం 26.9 మాత్రమే కాగా, బాలికల శాతం కొంత అధికంగా 27.6 శాతం నమోదైందిబాలికల కోసం ఎన్ని చట్టాలు చేసినా ఐ.సి.డి.ఎస్, ఐ.సి.పి.ఎస్, చైల్డ్ లైన్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు, మరెన్నో ప్రభుత్వేతర సంస్థలు బాల్య వివాహాలను నిరోధానికి కృషి చేస్తున్నప్పటికీ ఇంతటి స్థాయిలో బాల్య వివాహాలు నమోదుకావడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు.

# అటకెక్కిన ఆనందనిలయం ప్రాజెక్ట్

తిరుమల, డిసెంబర్ 13, (న్యూస్ పల్స్)టీటీడీ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆనంద నిలయం అనంత స్వర్ణమయం ప్రాజెక్ట్ కు మంగళం పాడేసింది. ఇచ్చిన విరాళాన్ని దాతలు వెనక్కు తీసుకునే అవకాశం కల్పించింది. లేదంటే వాటిని ఇతర ప్రాజెక్టులకు మళ్లించుకుంటామంటోంది టీటీడీ. 2009 జూన్ నుంచి అవాంతరాలు ప్రారంభమయిన ఈ ప్రాజెక్ట్ ఇప్పుడు పూర్తిగా అటకెక్కడానికి కారణం ఎవరు...శ్రీవారికి రాజుల కాలం నుంచి ఇప్పటి వరకు అలంకరణకు వినియోగించే ఆభరణాలే 1296కంటే పైనే ఉన్నాయి. ఇంతటి వైభవం కలిగిన స్వామివారు స్వయంభూవై వెలసిన ఆనంద నిలయం గోపురాన్ని 15వ శతాబ్దంలోనే స్వర్ణమయం చేశారు. అనంతమయిన సిరిసంపదలున్న శ్రీవారి ఆలయాన్ని అనంత స్వర్ణమయం చేయాలనుకున్నారు అప్పటి పాలకమండలి చైర్మన్ ఆదికేశవులునాయుడు. 2008 ఆగస్టులో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టగానే ఈ ప్రాజెక్ట్ ను తెర పైకి తీసుకొచ్చారు. 100 కోట్ల రూపాయల అంచనాతో 450 కేజీల బంగారాన్ని వినియోగించి శ్రీవారి ఆనంద నిలయాన్ని అనంత స్వర్ణమయం చేయాలని 2008 సెప్టెంబర్ లో తీర్మానించింది పాలకమండలి.2008 అక్టోబర్ 1న ఈ ప్రాజెక్ట్ ని అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రారంభించారు. అదే రోజే అప్పటి కర్నాటక సీఎం యడ్యూరప్ప ఈ ప్రాజెక్ట్ కు బంగారాన్ని విరాళంగా అందిచారు. తర్వాత భక్తులు పెద్ద ఎత్తున ముందుకొచ్చారు. విరాళాల స్వీకరణ ప్రారంభించిన నెలలోనే 83 మంది నుంచి 94.8 కేజీల బంగారం వచ్చింది. 187 మంది దాతలు 12.86 కోట్ల రూపాయల నిధులను స్వామికి సమర్పించారు. రెండు దశలలో ఈ ప్రాజెక్ట్ పూర్తి చెయ్యాలని నిర్ణయించారు. మొదటి దశలో శ్రీవారి ఆలయంలోని ఘంటా మండపం నుంచి హుండీ వరకు రెండో దశలో వైకుంఠ ప్రదక్షణ మార్గంలో బంగారు తాపడం చెయ్యించాలని నిర్ణయించారు.ఆనంద నిలయం అనంత స్వర్ణమయం ప్రాజెక్ట్ కు అనతి కాలంలోనే 270 మంది దాతలు స్పందించి భారీగా విరాళాలు అందించారు. ఈ ప్రాజెక్ట్ కు 2009 జూన్ నుంచి అవాంతరాలు ప్రారంభమయ్యాయి. కృష్ణారావు ఈవోగా బాధ్యతలు స్వీకరించాక? నెమ్మదిగా ప్రాధాన్యం తగ్గింది. దీనివల్ల టీటీడీపై ఎక్కువ భారం పడుతుందని అడ్డు చెప్పారు ఈవో. ఈ సమస్యను అధికమించేందుకు భక్తుల నుంచే విరాళాలు సేకరించాలని ప్రతిపాదించారు అప్పటి టీటీడీ చైర్మన్ ఆదికేశవులునాయుడు. ఇక పనులు సాగుతుండగానే ఈ ప్రాజెక్ట్ ఆగమ విరుద్దమంటూ బీజేపీ నేత సుబ్రమణ్య స్వామి హైకోర్టుకు ఎక్కారు. దీంతో మొదటి ఆవాంతరం ఎదురైంది?.కానీ ఆగమశాస్త్రం టీటీడీకి సంబంధించిన వ్యవహారం కావడంతో ఇందులో కోర్టు జోక్యం అనవసం అంటూ హైకోర్టు తేల్చేసింది. ఎన్ని అవాంతరాలు ఎదురైనా ప్రాజెక్ట్ ను పూర్తి చేయాలనే సంకల్పంతో ఆదికేశవులు నాయుడు ముందుకు వెళ్లాలని ప్రయత్నించినా.. క్రిష్ణారావు చివరిగా ఒక అస్త్రాన్ని వదిలారు. ప్రాజెక్ట్ కారణంగా శ్రీవారి ఆలయ పటిష్టత దెబ్బతింటుదనే ప్రతిపాదన ముందుకు తీసుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్ వల్ల ఆలయ గోడలకు 10 వేలకు పైగా మేకులు కొట్టాల్సి వస్తుందని, ఆలయ గోడల పై ఉన్న శాసనాలు కూడా కనుమరుగై పోతాయని ప్రభుత్వానికి లేఖ రాశారు. దీంతో ప్రాజెక్ట్ కు మళ్లీ బ్రేకులు పడ్డాయి?ఆనంద నిలయం అనంత స్వర్ణమయం ప్రాజెక్ట్ తో ఆలయ గోడల పటిష్టత దెబ్బతింటుందని తెలుపుతూ ప్రభుత్వానికి రాసిన లేఖ జత

చేస్తూ ఈఓ క్రిష్ణారావు కోర్టు మెట్లు ఎక్కడంతో?..ప్రాజెక్ట్ నిలిపివేయాంటూ నుంచి మధ్యంతర ఉత్తర్వులు జారీ అయ్యాయి. హైకోర్టు ఆదేశాల తర్వాత 2011 జనవరిలో సమావేశమైన టీటీడీ స్పెసిఫైడ్ అథారిటి?ప్రాజెక్ట్ కి భక్తులు ఇచ్చిన విరాళాలను వెనక్కి తీసుకోవడం?లేదా ఇతర ప్రాజెక్టులకు మళ్లించుకోవచ్చునంటూ ఆఫర్ ఇచ్చింది. దీంతో ముగ్గురు దాతలు 3 కేజీల బంగారాన్ని వెనక్కి తీసుకున్నారు. మరో 26 మంది 27 కేజీల బంగారాన్ని ఇతర ప్రాజెక్టులకు కానుకగా సమర్పించుకున్నారు.ఎప్పటికైనా ఆనంద నిలయం పనులు జరగకపోవా.. తాము ఇచ్చిన కానుకలు అందుకు వినియోగించక పోతారా అనే ఆశతో దాతలున్నారు. అయితే 60.28 కేజీల బంగారాన్ని?. 4.61 కోట్ల రూపాయలను?..అటు వెనక్కి తీసుకోలేదు.. ఇతర ప్రాజెక్టులకు మళ్లించలేదు. దీంతో తాజాగా జరిగిన పాలకమండలి సమావేశంలో ఇదే అంశం పై చర్చించిన పాలకమండలి?..ఇక ప్రాజెక్టును కొనసాగించే ఆలోచన లేకపోవడంతో?..చివరిగా భక్తులుకు విరాళాలు వెనక్కి ఇచ్చేయ్యడం లేదా వారు కోరితే ఇతర ప్రాజెక్టులకు మళ్లించడం?.ఒకవేళ దాతలు స్పందించకుంటే వాటిని టీటీడీ ట్రెజరీకి తరలించాలని అలా చేస్తే ఇక భక్తులకు వాటి పై ఎలాంటి హక్కులు ఉండవని తీర్మానించింది. టీటీడీలోని కొంత మంది వల్ల ఆగిపోయిన అనంత స్వర్ణమయం ప్రాజెక్ట్?..చివరికి దాతల మనోభావాలును దెబ్బతీసేలా తయారైంది.

# టీడీపీలో కోవర్టుల రచ్చ




విజయవాడ, డిసెంబర్ 13, (న్యూస్ పల్స్)తెలుగుదేశం పార్టీలో కోవర్టులున్నారా? పార్టీలో ఉంటూ వైసీపీకి అనుకూలంగా పనిచేస్తున్నారా? అంటే అవుననే అంటున్నారు. పార్టీ అధినేత చంద్రబాబు కోవర్టులున్న విషయాన్ని స్వయంగా చెప్పడంతో మరోసారి పార్టీలో చర్చ జరుగుతుంది. కోవర్టుల విషయంలో ఇక ఉపేక్షించబోనని చంద్రబాబు జారీ చేసిన హెచ్చరికలు ఎవరిని ఉద్దేశించినవన్న వ్యాఖ్యలు విన్పిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ సంధికాలంలో ఉంది.తెలుగుదేశం పార్టీలో కుక్కమూతి పిందెలున్నారని చంద్రబాబు స్వయంగా అంగీకరించారు. ఇది తేలిగ్గా కొట్టిపారేయాల్సిన విషయం కాదు. పార్టీ ఓటమి పాలయిన రెండున్నరేళ్ల తర్వాత చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు. నిజానికి ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీకి 175 నియోజకవర్గాల్లో బలమైన క్యాడర్ ఉంది. ఓటు బ్యాంకు కూడా ఉంది. గత ఎన్నికల్లో ఓడిపోతే ఓడిపోయి ఉండవచ్చు. కానీ నలభై శాతం ఓట్లను సాధించిందన్న విషయాన్ని విస్మరించకూడదు.కానీ తెలుగుదేశం పార్టీ ఓటమి తర్వాత అనేక మంది నేతలు వైసీపీకి అనుకూలంగా మారారని తెలుస్తోంది. దాదాపు 70 నియోజకవర్గాల్లో ఈ పరిస్థితి ఉన్నట్లు చంద్రబాబుకు నివేదికలు అందాయి. కుప్పం మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ ఓటమికి కూడా కోవర్టులే కారణమని చంద్రబాబు ఒక నిర్ణయానికి వచ్చారు. దీంతో ఇప్పటి వరకూ నియోజకవర్గాల ఇన్ ఛార్జులుగా ఉన్న వారి పనితీరును పరిశీలించిన చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం.నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అక్కడి నేతలు కావాలని ప్రజాదరణ లేని నేతలు అభ్యర్థులుగా ప్రకటించడంతోనే అక్కడ జీరో రిజల్ట్ వచ్చాయని చంద్రబాబు అభిప్రాయపడుతున్నారు. కేసులకు భయపడి కొందరు. ప్రలోభాలకు మరికొందరు వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. దీంతో వారందరినీ ఏరివేయాలని చంద్రబాబు డిసైడ్ అయ్యారు. మరి చంద్రబాబు ఎవరిపైన చర్యలు తీసుకుంటారన్నది చూడాల్సి ఉంది.

నెల్లూరులో వాళ్లపై చర్యలా

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఇద్దరు సీనియర్ నేతలను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. పార్టీ ఓటమికి వారిని బాధ్యులను చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. బాగానే ఉంది. చంద్రబాబు నిర్ణయం కరెక్టే. కానీ నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఘోర ఓటమికి ఈ చిన్న స్థాయి నేతలే కారణమా? అన్న చర్చ జరుగుతుంది. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన వారిని ఎవరినైనా సస్పెండ్ చేయాల్సిందే.కానీ చంద్రబాబు చేసిందేమిటి? అసలు కారకులను వదిలేసి చిన్న నేతలను బలిచేస్తే ప్రయోజనం ఉంటుందా? నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కు ఇటీవల ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. 54 డివిజన్లలో టీడీపీ అభ్యర్థులు ఘోరంగా ఓటమి పాలయ్యారు. జీరో రిజల్ట్ వచ్చింది. ఇదిగ్ర్భాంతి కరమైన విషయం. టీడీపీ జిల్లాలో బలంగా లేదా? అంటే ఎవరూ దానిని అంగీకరించరు. నెల్లూరు జిల్లాలో తొలి నుంచి టీడీపీ సత్తా చాటుతూనే వస్తుంది. అసెంబ్లీ ఎన్నికల్లో పది అసెంబ్లీ స్థానాలను గెలవలేకపోయినా, ఒక్క డివిజన్ ను దక్కించుకోలేని హీనస్థితిలో ఉందా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నెల్లూరు జిల్లాలో టీడీపీకి హేమాహేమీలు ఉన్నారు. సుదీర్ఘకాలంగా పార్టీకి అన్ని విధాలుగా అండగా ఉన్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, బీద రవిచంద్ర యాదవ్ వంటి నేతలున్నారు. ఎన్నికలకు ముందు బాధ్యతలను వీరికే చంద్రబాబు అప్పగించారు. అభ్యర్థుల ఎంపిక కూడా వీరి కనుసన్నల్లోనే జరిగింది. చివరి నిమిషం వరకూ అభ్యర్థులను ఎంపిక చేయలేకపోయారు. ఎవరు కారణం? వీరితో పాటు సీనియర్ నేతలు యనమల రామకృష్ణుడు, నిమ్మకాలయ చినరాజప్ప, అచ్చెన్నాయుడు వంటి వారు కూడా నెల్లూరు కార్పొరేషన్ పై దృష్టి పెట్టారు. కానీ సీనియర్ నేతలు ఈ ఓటమికి కారణం కాదని చంద్రబాబు తేల్చేసినట్లయింది. గ్రంధాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కిలారి వెంకటస్వామి నాయుడు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వేలూరి రంగారావులను సస్పెండ్ చేశారు. ద్వితీయ శ్రేణి నేతలను బాధ్యులను చేసి అసలు కారకులను వదిలేయడం చర్చనీయాంశమైంది.

## ప్రజాసమస్యల పరిష్కార వేదిక స్పందన ద్వారా స్వీకరించిన వినతులను వెంటనే పరిష్కరించండి

### రెవిన్యూ డివిజనల్ అధికారి జి. శ్రీనివాసులు



జమ్మలమడుగు, డిసెంబర్ 13ప్రజాసమస్యల పరిష్కార వేదిక “స్పందన” కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులకు వెంటనే పరిష్కార మార్గాలు చూపాలని రెవెన్యూ డివిజన్ అధికారి జి. శ్రీనివాసులు మండల తాసిల్దార్లను, సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఆర్డీఓ కార్యాలయంలోని తన ఛాంబర్లో వివిధ గ్రామాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజన్ అధికారి జి. శ్రీనివాసులు మాట్లాడుతూ “స్పందన” కార్యక్రమానికి భూతగాదాల సమస్యలు అత్యధికంగా వస్తున్న నేపథ్యంలో అర్జీ దారుల నుండి స్వీకరించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మండల తాసిల్దార్ లను సూచించారు. సివిల్ కేసులకు సంబంధించిన దరఖాస్తులు మినహా ఇతరత్రా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను ఆలస్యం లేకుండా తక్షణమే పరిష్కరించాలని తాసిల్దార్లను, సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ బంజరు భూముల్లో గృహాలు నిర్మించుకొని వుంటే సంబంధిత గృహ లబ్ధిదారులు ప్రభుత్వ జీఓ నెం.225 ప్రకారం రెగ్యులైజేషన్ చేసుకునేందుకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం కింద వన్ టైమ్ సెటిల్మెంట్ ద్వారా గృహాల రిజిస్ట్రేషన్ పై విస్తృత అవగాహన తీసుకురావాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ, మండల స్థాయిలో స్పందన ద్వారా పరిష్కారం కాని సమస్యలకు సంబంధించిన అర్జీలు మాత్రమే డివిజన్ స్థాయికి పంపాలని సంబంధిత మండల అధికారులను సూచించారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో కూడ ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమన్నారు.ముద్దనూరు మండలం కె.తిమ్మాపురం గ్రామ నివాసి జంగాల చిన్న ఓబులేసు సర్వే నెం.90/1 లో 2.89 ఎకరాల భూమిని దౌర్జన్యంగా ఆక్రమించుకుని సాగు చేసుకుంటున్నారని విచారణ జరిపించి తనకు న్యాయం చేయాలని ఆర్డీఓకు దరఖాస్తు చేసుకున్నారు. దువ్వూరు మండల నివాసి బాల గురవయ్య సర్వే నెం.233లో 24 సెంట్ల భూమి తన పూర్వీకుల నుండి తనకు సంక్రమించిందని ఈ మేరకు పాసుబుక్ మంజూరు చేయాల్సిందిగా ఆర్డీఓకు దరఖాస్తు సమర్పించుకున్నారు.

# కోట్ల ఫ్యామిలీ వీఆర్ఎస్..నా

కర్నూలు, డిసెంబర్ 13, (న్యూస్ పల్స్)రాజకీయాల్లో ఏదైనా జరగొచ్చు. పాలిటిక్స్ లో కింగ్ లాగా బతికిన కుటుంబాలు సయితం పరిస్థితులు అనుకూలించక రాజకీయాల నుంచే తప్పుకోవచ్చు. అనేక ఉదాహరణలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ లో కోట్ల కుటుంబం కూడా ఇప్పుడు బలవంతంగా రాజకీయాల నుంచి విరమించుకునే పరిస్థితులు నెలకొన్నాయి. తెలుగుదేశం పార్టీలోనే కోట్ల కుటుంబానికి ప్రత్యర్థులు ఎక్కువవుతున్నారు. మరోసారి పార్టీ మారే ధైర్యం కోట్ల కుటుంబం చేయలేదు. ఒకప్పుడు శాసించి.... కుటుంబం ఒకప్పుడు కర్నూలు జిల్లాను శాసించింది. కోట్ల విజయభాస్కర్ రెడ్డి ముఖ్యమంత్రిగా, ఆయన తనయుడు కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యుడిగా దశాబ్దాల పాటు కొనసాగారు. అయితే అది గతం. కాంగ్రెస్ లోనే వారి ఆధిపత్యం చెల్లుబాటు అయింది. జాతీయ పార్టీ కావడంతో వారికి ఎదురులేకుండా పోయింది. కానీ ప్రాంతీయ పార్టీల్లో అలా కుదరదని వారికి ఇన్నాళ్లకు తెలిసి వచ్చింది. గత ఎన్నికలకు ముందు కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి టీడీపీలో చేరారు. దశాబ్దకాలంగా వైరం ఉన్న కోట్ల, కేఈ కుటుంబాల మధ్య చంద్రబాబు సయోధ్య కుదిర్చారు. అయినా రెండు కుటుంబాలు గత ఎన్నికలలో ఘోర ఓటమిని చవిచూశాయి. ఆలూరు నుంచి పోటీ చేసిన కోట్ల సుజాతమ్మ, కర్నూలు ఎంపీగా పోటీ చేసిన కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి ఓటమి పాలయ్యారు. అయితే ఇప్పుడు మరోసారి కేఈ ఫ్యామిలీతో కోట్ల కుటుంబానికి రాజకీయ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కోట్ల నిర్ణయమేమిటో? ఆలూరు లేదా కర్నూలు ఎంపీగా పోటీ చేస్తానని కేఈ ప్రభాకర్ ప్రకటించడం సంచలనంగా మారింది. అలాగే 2014లో ఆలూరు నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయిన వీరభద్ర గౌడ్ కూడా సీటు తనదేనంటున్నారు. అక్కడ కార్యాలయాన్ని కూడా ప్రారంభించారు. ఇది కోట్ల కుటుంబానికి తలనొప్పిగా మారింది. డోన్ లోనూ టీడీపీ ఇన్ ఛార్జిగా ధర్మవరం సుబ్బారెడ్డిని చంద్రబాబు నియమించారు. దీంతో కోట్లకు అన్ని దారులు మూసుకుపోయేలా ఉన్నాయి. చంద్రబాబు తో చర్చించాక భవిష?యత్ నిర్ణయం తీసుకోవాలని కోట్ల కుటుంబం భావిస్తుంది.

# కాంగ్రెస్ కు మళ్లీ కొత్త సారథి..




విజయవాడ, డిసెంబర్ 13, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పై పార్టీ కేంద్ర నాయకత్వం ప్రత్యేక దృష్టి సారించింది. రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. తొలుత నాయకత్వాన్ని మార్చాలన్న నిర్ణయానికి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలకు ఇంకా మూడేళ్ల గడువు ఉంది. ఈ మూడేళ్లలో పార్టీని బలోపేతం చేసే నేత కోసం కాంగ్రెస్ వెతుకులాట ప్రారంభించింది. హైకమాండ్ ఇప్పటికే సీనియర్ నేతల నుంచి అభిప్రాయాలను సేకరించింది.. పార్టీ వ్యవహారాల ఇన్ చార్జి ఈ నెల 21, 22 తేదీల్లో విజయవాడకు రానున్నారు. స్థానిక నేతల అభిప్రాయాన్ని కూడా తీసుకోనున్నారు. నాయకత్వ మార్పిడి అవసరమని కాంగ్రెస్ అధినాయకత్వం గట్టిగా భావిస్తుంది. తెలంగాణ, కర్ణాటకల్లో నాయకత్వాన్ని మార్చిన తర్వాత పార్టీ బలోపేతం కావడమే కాకుండా, క్యాడర్ లో జోష్ పెరిగిన విషయాన్ని ఈ సందర్భంగా కొందరు నేతలు గుర్తు చేస్తున్నారు. .. పీసీసీ అధ్యక్షుడిగా సాకే శైలజనాథ్ బాధ్యతలను తీసుకుని రెండేళ్లు పూర్తయింది. అయితే ఈ రెండేళ్లలో కాంగ్రెస్ బలోపేతం అయిందా? అంటే లేదనే చెప్పాలి. ఏ ఎన్నికలోనూ పనితీరు కనపర్చ లేకపోయింది. నేతల మధ్య సమన్వయం కూడా లోపించింది. ఏ కార్యక్రమంలోనూ పట్టుమని ఇద్దరు ముఖ్య నేతలు పాల్గొన్న దాఖలాలు లేవు. తిరుపతి, బద్వేలు ఉప ఎన్నికలకు కూడా సీనియర్ నేతలు దూరంగా ఉన్నారు.. దీంతో పార్టీ అధినాయకత్వం బలమైన నేతను పీసీసీ చీఫ్ గా నియమించాలని భావిస్తుంది. రెడ్డి లేదా కాపు సామాజికవర్గం నుంచి నేతను ఎంపిక చేసే అవకాశాలున్నాయి. పార్టీ బలోపేతమయితేనే ఇతర పార్టీలు పొత్తు పెట్టుకునేందుకు ముందుకు వస్తాయని హైకమాండ్ భావిస్తుంది. అందుకే సాకే శైలజనాథ్ ను తప్పించడం ఖాయం. ఆయన స్థానంలో ఎవరు వస్తారన్నది ఆసక్తికరంగా మారింది. వచ్చే నెల మొదటి వారానికి దీనిపై స్పష్టత వచ్చే అవకాశముంది.

# జగన్ కు ఇరకాటంలో పెట్టేందుకేనా...

విజయవాడ, డిసెంబర్ 13, (న్యూస్ పల్స్)జగన్ కు బీజేపీ సహాయ నిరాకరణ చేస్తుందా? అవును. ఈ మధ్య కాలంలో బీజేపీ తమ వైఖరిని మార్చుకున్నట్లే కన్పిస్తుంది. జగన్ ను ఇరుకునపెట్టేందుకు బీజేపీ సిద్ధమయినట్లే అనిపిస్తుంది. అనేక విషయాల్లో కేంద్ర ప్రభుత్వం నుంచి జగన్ కు మొండి చేయి ఎదురవుతుంది. ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉండగానే బీజేపీ గేమ్ స్టార్ట్ చేసినట్లు కన్పిస్తుంది. వచ్చే ఎన్నికల నాటికి జగన్ ను మరింత బలహీనం చేయాలన్నదే బీజేపీ ఆలోచనగా ఉంది. వరద సాయాన్ని... జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలపైనే దృష్టి పెట్టారు. దీంతో లక్షల కోట్లు అప్పులు చేయాల్సి వస్తోంది. అయినా జగన్ కేంద్ర ప్రభుత్వం పై కొంత ఆశలు పెట్టుకున్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం మాత్రం ఏపీ వైపు చూడకూడదని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అందుకే ఇంతవరకూ వరద సాయాన్ని కూడా ఆంధ్రప్రదేశ్ కు ప్రకటించలేదు. వరదలతో ఏపీకి దాదాపు ఆరు వేల కోట్ల నష్టం వాటిల్లినా ఇంతవరకూ సాయం ప్రకటించలేదు. వరద బాధిత ప్రాంతాల్లో కేంద్ర బృందం పర్యటించి వెళ్లి దాదాపు వారం రోజులు కావస్తుంది. పార్లమెంటు శీతాకాల సమావేశాలు జరుగుతున్నాయి. అయినా భారీగా నష్టం సంభవించిన ఆంధ్రప్రదేశ్ వైపు కేంద్ర ప్రభుత్వం చూడటం లేదు. మరోవైపు విశాఖ రైల్వే జోన్ విషయంలోనూ కేంద్రం పిల్లిమొగ్గలు వేస్తున్నట్లే కన్పిస్తుంది. రైల్వేజోన్ తమ పరిశీలనలో లేదని చట్ట సభ సాక్షిగా బయటపెట్టింది. ఇక పోలవరం నిధులపై కూడా కేంద్రం దొంగాట ఆడుతుంది. సవరించిన అంచనాలతో సంబంధం లేదని చెబుతోంది. ప్రాజెక్టుకు సంబంధించిన నిధులను మాత్రమే విడుదల చేస్తామని, పునరావాసంతో తమకు సంబంధం లేదని చెబుతోంది. ఇరవై వేల కోట్ల రూపాయల కోత విధించింది. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రయోజనాలను సాధించడంలో జగన్ విఫలమయ్యాడన్న ముద్ర వేయడానికే బీజేపీ ప్రయత్నిస్తునట్లు కనిపిస్తుంది. మరి జగన్ కేంద్ర ప్రభుత్వం తో ఇంకా రాజీ ధోరణిని అవలంబిస్తారా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.

# అతిసార టెన్షన్...

నెల్లూరు, డిసెంబర్ 13, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్‌ను కలుషిత నీరు మళ్లీ కలవర పెడుతోంది. చిత్తూరు జిల్లాలో కలుషిత నీరు తాగడంతో చాలామంది అతిసారకు గురయ్యారు. గంగాధర నెల్లూరు మండలం కడపగుంటలో అతిసార విజృంభిస్తోంది. ఇక్కడ వాంతులు విరేచనాలతో ఇప్పటికే ఇద్దరు మృతి చెందారు. యాగవల్లి అనే మహిళ తిరుపతి రుయా ఆసుపత్రిలో, సుగుణమ్మ చిత్తూరు ప్రభుత్వాసుపత్రిలో మృతిచెందినట్టు చెప్పారు వారి బంధువులు. 15 రోజుల్లో 60 మందికి పైగా ఆసుపత్రి పాలు కావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. తిరుపతి రుయా ఆసుపత్రిలో ప్రస్తుతం ఐదుగురు, చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రిలో నలుగురికి చికిత్స అందిస్తున్నారు వైద్యులు. అయితే, ఈ వ్యాధికి కారణం కలుషిత నీరేనని, అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రజలు. అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు గ్రామస్థులు. తాగునీరు కలుషితం, పరిసరాలు అపరిశుభ్రతే కారణమంటున్నారు వైద్యులు. దీనిపై దృష్టిపెట్టి తమను రక్షించాలని వేడుకుంటున్నారు ప్రజలు.ఆశ, ఏఎన్ఎం, వాలంటీర్, డాక్టర్ల సమన్వయంతో చర్యలు చేపట్టాలని గతంలోనే ఆదేశించారు ముఖ్యమంత్రి జగన్. ఇటీవల కర్నూలు జిల్లాలో అతిసారం ప్రబలినప్పుడు, ప్రతి 100 కుటుంబాలకు ఒక మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు అధికారులు. కడపగుంటలో కూడా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు ప్రజలు.

# స్కిల్ డెవలప్ మెంట్ లో స్కామ్...

గుంటూరు, డిసెంబర్ 13, (న్యూస్ పల్స్) ఏపీలో స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ ప్రకంపనలు పుట్టిస్తోంది. సోదాలతో స్పీడ్ పెంచిన సీఐడీ అరెస్టులతో దూకుడు పెంచింది. వందల కోట్ల రూపాయల స్కామ్ చేసిందెవరు? వాళ్ల వెనుక ఉన్నదెవరు? ఇదే ఇప్పుడు మెయిన్ పాయింట్‌గా మారింది. దీంతో, స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో అసలు సూత్రధారులెవరో? ఎవరెవరు ఎంతంత నొక్కేశారో తేల్చే పనిలో పడింది సీఐడీ. మొత్తం 26మందిని ఎఫ్ఐఆర్‌లో చేర్చిన సీఐడీ ప్రస్తుతం నలుగురిని అదుపులోకి తీసుకుంది.స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ పేరుతో పెద్దఎత్తున అవినీతి జరిగిందనేది అభియోగం. షెల్ కంపెనీల పేరుతో 241కోట్ల రూపాయలను దారి మళ్లించినట్లు సీఐడీ గుర్తించింది. ఈ కేసు లింకులు అనేకచోట్ల ఉండటంతో కీలక ఆధారాలు సేకరిస్తోంది. ఏకకాలంతో ముంబై, పుణె, ఢిల్లీ, హైదరాబాద్, విజయవాడతోపాటు పలు నగరాల్లో మొత్తం 8 టీమ్స్ దర్యాప్తు చేపట్టాయి.ఎ6 సీమెన్స్ మాజీ ఎండీ సౌమ్యాద్రి శేఖర్ బోస్, ఎ8 డిజైన్ టెక్ ఎండీ వికాస్ కన్వేల్కర్, ఎ10 సిల్వర్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ముకుల్ అగర్వాల్‌ను అరెస్ట్ చేసి రిమాండ్ చేశారు. ఆరోగ్య కారణాలతో ముకుల్ అగర్వాల్‌ను మచిలీపట్నం జైలుకు తరలించగా, మిగతా ఇద్దరు నిందితులను విజయవాడ జైలుకు షిఫ్ట్ చేశారు. ముకుల్ అగర్వాల్ కోవిడ్ రిపోర్ట్ రాగానే అతడిని కూడా విజయవాడ జైలుకు తరలించనున్నారు. అయితే, ఎ1 మాజీ స్పెషల్ సెక్రటరీ ఘంటా సుబ్బారావును అదుపులోకి తీసుకున్న సీఐడీ? ఆయనను కోర్టులో హాజరుపర్చాల్సి ఉంది. ఈ స్కామ్‌లో ఎ2గా ఉన్న రిటైర్డ్ ఐఏఎస్ లక్ష్మీనారాయణ ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈయన స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు మొదటి డైరెక్టర్‌గా పనిచేశారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఓఎస్డీగా పనిచేశారు. దాంతో, ఈ కేసులో అత్యంత కీలకంగా మారారు లక్ష్మీనారాయణ.ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ ఛైర్మన్ ఫిర్యాదుతో ఈ స్కామ్ తెరపైకి వచ్చింది. ఇందులో గత ప్రభుత్వ పెద్ద తలకాయల పాత్ర ఉందనేది ఆరోపణ. అందుకే, ఈ కేసును అత్యంత సీరియస్‌గా తీసుకుంది సర్కార్.

# కర్నూలు జెడ్పీ ఎన్నికల్లో ట్విస్టులు

కర్నూలు, డిసెంబర్ 13, (న్యూస్ పల్స్)అనుకోకుండా జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవి వరించింది.! కానీ 2 నెలలు తిరగకుండానే రాజీనామా చేయాల్సి వస్తోంది. మరి ఇచ్చిన మాట ప్రకారం రిజైన్ చేస్తారా? లాస్ట్ మినట్‌లో ట్విస్ట్‌లు కొనసాగుతాయా? కర్నూలు జిల్లా పరిషత్ ఛైర్మన్ వివాదం ఇంట్రెస్టింగ్‌గా మారింది. జడ్పీటీసీ ఎన్నికలకు ముందు జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని సీనియర్ నేత ఎర్రబోతుల వెంకటరెడ్డి కి ఇవ్వాలని అధిష్టానం నిర్ణయించింది. కొలిమిగుండ్ల నుంచి జడ్పిటిసి గా ఏకగ్రీవం అయిన ఎర్రబోతుల వెంకటరెడ్డి ? ఆ తర్వాత కరోనాతో మృతిచెందారు. అదృష్టవశాత్తూ సంజామల జెడ్ పి టి సి వెంకటసుబ్బారెడ్డిని జిల్లా పరిషత్ చైర్మన్ పదవి వరించింది.కొలిమిగుండ్ల ఉప ఎన్నికలలో ఎర్రబోతుల వెంకటరెడ్డి కుటుంబం నుంచి జెడ్పీటీసీ గా గెలిచిన తర్వాత రాజీనామా చేయాలని వెంకటసుబ్బారెడ్డికి పార్టీ అప్పట్లోనే సూచించింది. అనుకున్నట్లుగానే ఎర్రబోతుల వెంకటరెడ్డి కుమారుడు పాపిరెడ్డి ఇ కొలిమిగుండ్ల జడ్పిటిసి గా ఏకగ్రీవంగా అయ్యారు. ముందుగా చెప్పిన ప్రకారం? సోమవారం రాజీనామా చేయాలని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి ఆదేశించారు.వెంకటసుబ్బారెడ్డి రాజీనామా చేస్తారా..? లేదా అనే దానిపై ఉత్కంఠ నెలకొంది. దీనిపై పార్టీ నేతలు ఎవరూ కూడా నోరు మెదపడం లేదు. రాజీనామా చేయాలని వెంకటసుబ్బారెడ్డి చెప్పిన విషయం వాస్తవమే అని ఎమ్మెల్యే రామిరెడ్డి ఫోన్లో తెలిపారు. అయితే వెంకటసుబ్బారెడ్డి మాత్రం ముఖ్యమంత్రిని కలిసిన తర్వాత రాజీనామా చేయాలని అని అనుకుంటున్నారు.వైయస్ కుటుంబానికి వెంకటసుబ్బారెడ్డి దగ్గర వ్యక్తి . ఇప్పటికే కడప ఎంపీ అవినాష్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి అపాయింట్మెంట్ కోసం వెంకటసుబ్బారెడ్డి కోరారు. తనను జడ్పీ చైర్మన్ గా ముఖ్యమంత్రి జగన్ కొనసాగిస్తారని.. రాజీనామా చేయమని చెప్పి పక్షంలో.. రాజకీయ భవిష్యత్తు పై ఏదో ఒక హామీ ముఖ్యమంత్రి నుంచి వస్తుందని వెంకటసుబ్బారెడ్డి ఆశిస్తున్నారు. దీంతో జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఎన్ని మలుపులు తిరుగుతుందో అనేదానిపై రోజురోజుకు ఉత్కంఠ పెరుగుతోంది.ముందుగా చెప్పిన ప్రకారం రాజీనామా చేయాలని వెంకటసుబ్బారెడ్డిని ఆదేశించారు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి. మరి ఆయన రాజీనామా చేస్తారా లేదా అన్నది ఇప్పుడు ఉత్కంఠను రేకెత్తిస్తోంది.

# తడికలపూడిలో భారీ చోరీ

ఏలూరు డిసెంబర్ 13, (న్యూస్ పల్స్)ఇంటి వారందరు బంధువు లింట్లో పెళ్ళికెళ్ళిన సమయం చూసుకుని దొంగలు నగదు ; నగలు దోచుకున్న సంఘటన సోమవారం తెల్లవారుజామున తడికలపూడిలో వెలుగు చూసింది. పశ్చిమ గోదావరి జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి లో జరిగింది. బాధితుడు అత్యం వెంకటేశ్వరరావు కుటుంబంతో ఆదివారం సాయంత్రం శుభకార్యానికి కుటుంబంతో కలిసి వెళ్లారు. పెళ్లి నుండి సోమవారం ఉదయం తెల్లవారుజామున తడికలపూడి తిరిగి వచ్చారు. బీరువాలు పగలకొట్టి ఉండటం, డబ్బు నగలు పోయినట్లు బాధితులు గుర్తించారు. ఆగంతకులు తలుపులు బద్దలుకొట్టి లోపలికి ప్రవేశించారు.

# అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

**గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో అర్జీలు పరిష్కారం కాకపోతే నే జిల్లా కేంద్రానికి రావాలి**

**జాయింట్ కలెక్టర్ (అభివృద్ధి) సాయికాంత్ వర్మ**

కడప, డిసెంబర్ 13 ప్రజా సమస్యల పరిష్కారార్థం ఏర్పాటు చేసిన "స్పందన" కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జాయింట్ కలెక్టర్ (అభివృద్ధి) సాయికాంత్ వర్మ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాల్లో.. ప్రజా ఫిర్యాదుల స్వీకరణ "స్పందన" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ (అభివృద్ధి) సాయికాంత్ వర్మ తో పాటు డిఆర్వో మాలోల , స్పెషల్ కలెక్టర్ రామమోహన్, డ్వామ పీడీ యదుభూషన్ రెడ్డి, ఐసిడిఎస్ పీడీ పద్మజ ..లు హాజరై.. ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ (అభివృద్ధి) సాయికాంత్ వర్మ మాట్లాడుతూ.... సంబంధిత అధికారులు .. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పారదర్శకంగా అర్జీదారుడు సంతృప్తిచెందేలా పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రూపొందించిన స్పందన పోర్టల్ ద్వారా.. ప్రజా సమస్యలను మరింత సులభతరంగా, నాణ్యతతో పరిష్కరించడంతో పాటు.. పరిష్కార నివేదికను కూడా సంబందిత పోర్టల్లో పొందుపరచాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాల్లోనే ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. జిల్లా స్థాయి అధికారులను.. మండల ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని.. తహసీల్దారు, ఎంపిడివో, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ డివిజన్ పరిధిలో సబ్ కలెక్టర్, ఆర్డీవోలు ఆయా కేంద్రాల్లో అందుబాటులో వుంటారన్నారు. వారితో పాటు డివిజన్ స్థాయిలో డివిజనల్ అధికారులు కుడా అందుబాటులో ఉంటారన్నారు. కావున అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్ లలో అధికారులకు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అక్కడ తమ సమస్యలు పరిష్కారం కాకపోతేనే అర్జీదారులు స్పందన అర్జీల రసీదుతో జిల్లా కేంద్రానికి రావచ్చునన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గుర్తించి.. వ్యయ ప్రయాసలకోర్చి జిల్లా కలెక్టరేట్ లో జరిగే స్పందనకు హాజరై.. తమ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని ఆయన స్పష్టం చేశారు. కొవిడ్ ప్రొటోకాల్ ను విధిగా పాటించాలి : ప్రస్తుతం రాష్ట్రంలో కోవిడ్ ముప్పు పూర్తిగా తొలగిపోనందున ... అధికారులు, వారి సిబ్బంది, ప్రజలు అందరూ తప్పనిసరిగా మాస్కు ధరించాలని, భౌతిక దూరం పాటిస్తూ ... తరచుగా సానిటైజర్ తో కానీ సబ్బుతో కానీ చేతులను శుభ్రం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ (అభివృద్ధి) సాయికాంత్ వర్మ అన్నారు. కోవిడ్ ప్రొటోకాల్ ను పాటించడం ద్వారా తమతో పాటు ఇతరులను కూడా కొవిడ్ బారిన పడకుండా కాపాడుకోవచ్చునన్నారు. అనంతరం అర్జీదారులనుండి వారు అర్జీలను స్వీకరించారు. స్పందన ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని....×గోపవరం మండలం, కాలనీ-1 గ్రామానికి చెందిన మాతంగి మాతృబినా.. పుట్టుకతో అంధురాలు అయిన తనకు ప్రభుత్వం ఏదైనా ఉద్యోగం, ఇంటిస్థలం, జీవనాధారం కోసం కొంత భూమి మంజూరు చేయాలని.. జిల్లా కలెక్టర్ వారికి విన్నవిస్తూ స్పందనలో వినతి పత్రం సమర్పించారు.× మైదుకూరు మండలం, వర్ధాయపల్లె హరిజనవాడకు చెందిన ఎన్. నరసింహులు.. నేషనల్ హైవే విస్తరణలో.. జి.వి.సత్రం క్రాస్ వద్ద అలై న్ మెంట్ లో కొద్దిపాటు మార్పు చేసి.. తమ ఇంటిని కాపాడండని... జిల్లా కలెక్టర్ ను వేడుకుంటూ అర్జీ సమర్పించారు. × కడపకు చెందిన కె. రాజీవ్ కుమార్.. ఎస్సి (మాల) కులానికి చెందిన.. తను, యదవ కుల అమ్మాయిని కులాంతర వివాహం చేసుకున్నానని.. జీవన భృతి కోసం సిద్దవటం మండలంలో.. కొంత ప్రభుత్వ అసైన్డ్ భూమిని మంజూరు చేయాలని కోరుతూ.. స్పందనలో వినతి పత్రాన్ని సమర్పించారు.×ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ నాగరాజు, పంచాయతీ రాజ్ ఎస్ఈ శ్రీనివాస రెడ్డి, స్టెప్ సీఈఓ రామచంద్రా రెడ్డి, ఎస్ సి కార్పొరేషన్ ఈడి వెంకట సుబ్బయ్య, విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు వాణి, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రెడ్డి, అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ మత పుస్తకాలు దగ్ధం చేసిన ఆర్ఎస్ఎస్ గుండాలను వెంటనే అరెస్టు చేయాలి

కడప డిసెంబర్ 13 ఇటీవల బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో మైనార్టీల పైన మైనారిటీల మత గ్రంథాల పైన ఆర్ ఎస్ ఎస్ గుండాలు దాడులు చేయటం పవిత్ర గ్రంథాలను దగ్ధం చేయడం లాంటివి చేస్తున్నారని, ఇలాంటి వారిని వెంటనే అరెస్టు చేయాలని ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. సోమవారం ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి షేక్. మక్బూల్ భాష పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, బిజెపి అధికారంలో ఉన్న కర్ణాటకలో ఆర్ ఎస్ ఎస్ గుండాలు మరోసారి రెచ్చిపోయారు అని ఆయన అన్నారు. క్రైస్తవ మత ప్రతినిధులు తమ ప్రచారం కార్యక్రమంలో భాగంగా కోలార్ పట్టణంలో ఇంటికి వెళుతుండగా, వారిని ని ఆర్ ఎస్ ఎస్ గుండాలు అడ్డగించి వారి వద్ద ఉన్న పుస్తకాలు లాక్కొని నిప్పు పెట్టడం దారుణమని ఆయన అన్నారు. గతంలో కూడా త్రిపురలో మసీదుల పైన దాడులు చేసి పవిత్ర ఖురాన్ దగ్ధం చేశారని ఇప్పటివరకు త్రిపుర రాష్ట్రం లో కూడా ఏ ఒక్కరిని అరెస్టు చేయలేదని ఆయన అన్నారు. ఇలాంటివారిని వెంటనే అరెస్టు చేయాల్సింది పోయి, కర్ణాటక ప్రభుత్వం రచ్చబండ పంచాయతీ చేసి వదిలేయటం వెనుక రహస్యం ఏమిటో అర్థం కావడం లేదని ఆయన అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో మైనార్టీలపై పన్నెండు నెలల వ్యవధిలోనే 38 సార్లు దాడులు జరిగాయని ఇంతవరకు ఏ ఒక్కరికి అరెస్టు చేయకపోవడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. పైగా ఇంటింటికి తిరిగి ప్రచారం చేయొద్దని మతపరమైన పుస్తకాలు పంచవద్దని క్రైస్తవ మతానికి చెందిన వ్యక్తులను పోలీసులు హెచ్చరించడం దారుణమన్నారు. ఇప్పటికే క్రిస్టియన్ల పైన 32 దాడులు జరిగాయని అక్టోబర్ నుండి డిసెంబర్ మధ్య దాడులు జరిగాయని ఆయన అన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో పదే పదే మైనార్టీలపై, దళితులపై, క్రిస్టియన్ల పై, అనేక రకాల దాడులు జరుగుతున్నాయి, దాడులు చేస్తున్న వారిపై ప్రభుత్వాలు అరెస్టు చేయకుండా వెనుకబడిన మైనార్టీల నే అణగదొక్కడం కోసం, ఆ రాష్ట్రాలలో బలవంతపు మత మార్పిడి నిరోధక చట్టం తీసుకురావడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. ఇప్పటికే బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రంలో ఉత్తర ప్రదేశ్ లో అమల్లో ఉందని, హర్యానా, కర్ణాటక రాష్ట్రాలలో కూడా అమలు చేస్తామని చెప్పటం వారి ఉద్దేశ్యం ఏమిటో అర్థం కావడం లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి, మైనార్టీల పైన జరుగుతున్న దాడులను వారి వారి మత పవిత్ర గ్రంథాలను దహనం చేస్తున్న ఆర్ఎస్ఎస్ గుండాలను వెంటనే అరెస్టు చేయించాలని ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కమిటీ కేంద్రాన్ని కోరుకుంటున్నది. ఈ కార్యక్రమంలో ఆప్ కి ఆవాజ్ జిల్లా నాయకులు మున్నా పాల్గొన్నారు.

# ఆర్థిక దివాళా దిశగా రాష్ట్రం



పిఠాపురం డిసెంబర్ 13 హింస, అవినీతి, కక్ష సాధింపు చర్యలు తో రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పరిపాలిస్తున్నాడు అని , రాష్ట్రం ఆర్థికంగా దివాలా తీసే దిశగా ప్రయాణం సాగిస్తుందని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు ఆరోపించారు. గొల్లప్రోలులో వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం ఆవరణలో పిఠాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం గౌరవ సభ కార్యక్రమం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ ఆధ్వర్యంలో జరిగింది..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు యనమల రామకృష్ణుడు, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ,కాకినాడ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా దివంగత నాయకుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు విగ్రహానికి యనమల రామకృష్ణుడు , చినరాజప్ప. వర్మ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించి , ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే వర్మ సభను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అరాచక పాలన పై మాట్లాడారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ సభను ఉద్దేశించి మాట్లాడారు. జ్యోతుల నవీన్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి చేసేవరకూ ప్రతి తెలుగుదేశం కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి లేదని వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం పిఠాపురం నియోజకవర్గం ప్రజల కోసం మాజీ ఎమ్మెల్యే వర్మ ఎంతో కష్టపడుతున్నాడు అని అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తిరిగి సుపరిపాలన రావాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ఈ సందర్భంగా తెలియజేశారు .ఈ కార్యక్రమం అనంతరం మాజీ ఎమ్మెల్యే వర్మ తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి యనమల రామకృష్ణుడును చినరాజప్ప ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి .పిల్లి సత్తిబాబు. యనమల శివరామకృష్ణ .భారీ ఎత్తున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..

# 34 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**ముగ్గురు స్మగ్లర్లు అరెస్టు**

తిరుపతి డిసెంబర్ 13 వాహనం లో 34 ఎర్రచందనం దుంగలను అక్రమ రవాణా చేస్తుండగా టాస్క్ ఫోర్స్ పోలీసులు అడ్డుకుని, వాహనం సహా ఎర్ర చందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వీటిని రవాణా చేస్తున్న ముగ్గురు స్మగ్లర్లు ను అదుపులోకి తీసుకున్నారు. టాస్క్ ఫోర్స్ ఎస్పీ మేడా సుందరరావుకు అందిన సమాచారం మేరకు డీఎస్పీ మురళీధర్, ఆర్ ఐ సురేష్ కుమార్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఆర్ ఎస్ ఐ సురేష్ బృందం ఆదివారం రాత్రి నుంచి అలిపిరి నుంచి శ్రీవారి మెట్టు వరకు కూంబింగ్ చేపట్టారు. అలిపిరి రోడ్డులో టిటిడి ఎంక్లోజర్ లో అరవింద్ ఐ ఆసుపత్రి ఎదురుగా ఉన్న అటవీ ప్రాంతంలో కొందరు వ్యక్తులు జైలో వాహనంలో ఎర్రచందనం దుంగలను లోడ్ చేస్తూండటం కనిపించింది.దీంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు వారిని చుట్టు ముట్టే ప్రయత్నం చేసినట్లు ఎస్పీ మేడా సుందరరావు తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్మగ్లర్లు దుంగలు పడవేసి పారిపోయారని, వారిలో ముగ్గురిని పట్టుకోగలిగినట్లు తెలిపారు. వారిని తమిళనాడు తిరువన్నామలై జిల్లాకు చెందిన బాల మురుగన్ (24), వెంకటేషన్ (27), అన్నాదురై (43) గా గుర్తించినట్లు తెలిపారు. వీరు లోడ్ చేస్తున్న జైలో వాహనం తో పాటు 34 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. స్మగ్లర్లు ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిపారు. ఈ కేసును సి ఐ వెంకట రవి నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ సమావేశంలో డీఎస్పీ మురళీధర్, ఆర్ ఐ సురేష్ కుమార్ రెడ్డి, సిఐలు వెంకట రవి, చంద్రశేఖర్, ఎఫ్ ఆర్ ఓ లు ప్రసాద్, ప్రేమ, ఆర్ ఎస్ ఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జలపాతంలో యువకుడు గల్లంతు

నెల్లూరు డిసెంబర్ 13, (న్యూస్ పల్స్)నెల్లూరు జిల్లా రాపూరు దగ్గర్లోని సిద్దేశ్వర కోన జలపాతం వద్ద అటవీ ప్రాంతంలో గూడూరుకు చెందిన కిషోర్ అనే యువకుడు గల్లంతు అయ్యాడు. సరదాగా వెళ్లిన ఐదుగురు యువకుల్లో ఒకరు గల్లంతు అయ్యాడు. రాపూరు చిట్వేల్ ఘాట్ రోడ్ లో సుమారు 10 కిలోమీటర్ల సమీపంలో ఉన్న సిద్దలయ్యకోన జలపాతం తిలకించేందుకు గూడూరు చవటపాలెంకు చెందిన ఐదుమంది యువకులు ఆదివారం సాయంత్రం జలపాతం వద్దకు చేరుకొని జలపాతం లో కొద్దిసేపు జలకాలాడారు. అసలే అటవీ ప్రాంతం చీకటి కావటంతో వారంతా తిరుగు ప్రయాణమయ్యారు. జలపాతం నుండి కొంత దూరం వచ్చిన తర్వాత వెనుకబడిన కిషోర్ కనిపించకపోవడంతో మిగిలిన నలుగురు స్నేహితులు ఆ ప్రాంతమంతా గాలించారు. కిషోర్ జాడ కనిపించకపోవడంతో రాపూరు పోలీసులకు రాత్రి 11 గంటలకు సమాచారం అందించారు... రాపూరు పోలీసుకు కేసు దర్యాప్తు చేస్తున్నారు

# ప్రమాదంలో కూరుకుపోయిన వ్యక్తిని కాపాడిన అటవీ శాఖ అధికారులు

కడప డిసెంబర్ 13, (న్యూస్ పల్స్)మైదుకూరు, బద్వేలు ప్రధాన రహదారి లోని జెట్ కొత్తపల్లి గ్రామ సమీపంలో ఆదివారం అర్ధరాత్రి లారీని వెనుకనుంచి మరో వాహనం ఢీకొంది. అందులోని డ్రైవర్ వాహనంలోనే ఇరుక్కుపోయాడు. అర్తనాదాలతో మిన్నంటుతున్నాయి. రక్షించండి రక్షించండి అంటూ ప్రాధేయపడుతున్నాడు. గస్తీలో ఉన్న అటవీ శాఖ అధికారులు ప్రమాదం జరిగిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వ్యక్తిని రక్షించేందుకు బయటకు తీసేందుకు ప్రయత్నం మొదలుపెట్టారు. చేతకాలేదు. మరో వాహనం సహాయంతో ఎట్టకేలకు అందులోని డ్రైవర్ ను బయటికి తీశారు. 108వాహనానికి స్వయంగా ఫోన్ చేశారు. 108 వాహనం వచ్చింది.తీవ్ర గాయాలతో ఉన్న డ్రైవర్ను అందులో ఎక్కించటంతో పాటు స్థానిక పోలీసులకు సమాచారం చేరవేశారు . అతని వద్ద ఉన్న లక్ష రూపాయల నగదును కూడా వారికి అప్పగించారు. అర్ధరాత్రి సమయంలో ప్రమాదంలో ఇరుక్కుపోయిన ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని కాపాడిన అటవీ అధికారులను సిబ్బందిని ప్రశంసిస్తున్నారు.




# పూర్తికాని మరమత్తులు..

అనంతపురం అనంతపురం జిల్లాలో మొన్న కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో అనేక ప్రాంతాల్లో రోడ్లు వంతెనాలు కొట్టుకుపోయాయి. నెల రోజులు గడుస్తున్నా రోడ్లు మరమ్మతులు పూర్తి కాలేదు. పుట్టపర్తి రాయలవారి పల్లెలో ప్రజలు కష్టాలు అన్నీఇన్ని కావు. గ్యాస్ బండలు తీసుకెళ్లే విధానం చూస్తుంటే అర్థం చేసుకోవచ్చు. ఇక గోరంట్ల బెంగళూరు ప్రధాన రహదారిలో సాయిబాబా గుడి వద్ద గత నెలలో కురిసిన వర్షాల కారణంగా ఇప్పటికీ నీళ్లు రోడ్డు మీద వెళ్తున్నా అధికారుల దృష్టికి రాలేదు. లోతైన గుంతలు ఏర్పడి రహదారిపై వెళ్లే ప్రయాణికులకు ద్విచక్ర వాహనదారులకు వెళ్లడానికి సరైన దారి లేక వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లలు బైక్ దిగుతూ గుంతలు దాటుతూ నడుచుకుంటూ వెళ్లి తర్వాత వాహనాలు ఎక్కి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.

# ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ధర్నా

కడప డిసెంబర్ 13కడప నగర సమస్యలు పరిష్కారం చేయమంటే అక్రమ అరెస్టులు ప్రజా సమస్యల పరిష్కారం కోసం చలో కార్పొరేషన్ కార్యక్రమాన్ని ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తే సమస్యను పక్కదారి పట్టించే అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని వారు అన్నారు తక్షణమే నివాస ప్రాంతాల్లో రోడ్లు డ్రైనేజీ కాలువలు మంచినీటి సమస్యలు తక్షణమే పరిష్కరించాలి, అనేక రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా నిలిచిన వర్షపు నీటినే తొలగింపుకు కార్పొరేషన్ యాజమాన్యం వై ఎస్ ఆర్ సి పి మేయర్ చర్యలు తీసుకోవాలి, లేనిపక్షంలో మరోమారు ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఐక్య వేదిక నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తాగునీరు సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మిగనూరు డిసెంబర్ 13 పట్టణంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల నందు తాగునీటి సమస్య పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తాసిల్దార్ జయన్న కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ తాలూకా ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రదీప్ ఏఐఎస్ఎఫ్ తాలూకా సహాయ కార్యదర్శి దస్తగిరి మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం సమయంలో విద్యార్థులు త్రాగటానికి నీటి కోసం మున్సిపల్ కార్యాలయం ఆర్ బి కార్యాలయం సోమప్ప సర్కిల్ ఉన్న వాటర్ పైపు దగ్గరికి వెళ్లడం జరుగుతుందని తక్షణమే తాగునీటి సమస్యలు పరిష్కరించాలని కోరారు.. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు దివాకర్, నబి ,అశోకు, లక్ష్మన్న, కేసన్న మహబూబ్ బాషా, చిన్న పాల్గొన్నారు

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ

శ్రీకాళహస్తి డిసెంబర్ 13 శ్రీకాళహస్తీశ్వరాలయం లో సోమవారం తెల్లవారు జామున నుంచి భక్తులు పోటెత్తారు. కర్ణాటక, తమిళ నాడు,తెలంగాణ నుంచి రాహు కేతు సర్ప దోష నివారణ పూజ నిర్వహించకునేందుకు భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చారు. గత కొన్ని రోజులు వర్షాల కారణం శ్రీకాళహస్తీశ్వరాలం లో భక్తులు లేక వెలవెల బోయింది. సోమవారం శివుడు కి ప్రీతి పాత్రమయిన రోజు కావడం తో భక్తుల తో రాహు కేతు మండ పాలు నిండిపోయాయి. వారికి క్యూ లైన్ దగ్గర ఏలాంటి అసౌకర్యాయలు జరగకుండా ఇ. ఓ పేద్ది రాజు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. డిప్యూటీ ఈవో కృష్ణ రెడ్డి, ఆలయ తనిఖీ ల అధికారి విజయ సారథి, .ఏ .ఇ.ఓ దనపాల్ తదితరులు పాల్గోన్నారు

# 44 సంవత్సరాల నుండి సాగులో ఉన్నా రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వడం లేదు

## సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాబ ఫక్రుద్దీన్



నంద్యాల డిసెంబర్ 13,( విభారె) :- 44 సంవత్సరాలుగా సాగులో ఉండి పంట సాగు చేస్తున్న గుంపరమందిన్నె గ్రామ రైతులకు పంట నమోదు కార్యక్రమం చేపట్టాలన్నారు . సిపిఐ ఏపీ రైతు సంగం 1977 ల్యాండ్ సీలింగ్ చట్టం కింద సిరివెళ్ల మండలం గుంపరమందిన్నె గ్రామంలో 54 ఎకరాల భూమిని 57 మంది రైతులకు అప్పట్లో పంపిణీ చేయడం జరిగిందని అన్నారు . అప్పటినుండి పట్టాలు పొందిన రైతులు భూమిని సాగు చేసుకుంటున్నారని అన్నారు. కానీ ఇంతవరకూ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా రైతుల పేరుమీద పట్టాదారు పాస్ పుస్తకం లో ఆన్లైన్ చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు . కానీ పొలం ఇచ్చినటువంటి లక్ష్మిరెడ్డి వారసుల అయినా వెంకట్రామిరెడ్డి పేరుమీదనే అధికారులు ఆన్లైన్ చేశారన్నారు. అధికారులు వెంకట్ రామ్ రెడ్డి చేసిన ప్రలోభాలకు తలొగ్గి అధికారులు ఆన్లైన్ చేయడం జరిగిందన్నారు. 44 సంవత్సరాలుగా సాగు చేస్తున్న రైతులను దగా చేయడమేనని అన్నారు. 44 సంవత్సరాల నుండి పట్టాలు పొంది సాగు లో ఉన్నటువంటి రైతుల పేరుమీద ఆన్లైన్ నమోదు చేసి పంట నమోదు కార్యక్రమం చేపట్టాలని సిపిఐ పార్టీ రైతు సంఘం డిమాండ్ చేస్తున్నామన్నారు. అందులో భాగంగా సోమవారం నాడు నంద్యాల ఆర్డీవో కార్యాలయం నందు ఎస్ వన్ మల్లికార్జున గారికి మెమోరాండం సమర్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాబా ఫక్రుద్దీన్, చెప్పే అల్లగడ్డ తాలూక కార్యదర్శి భాస్కర్, ఏపీ రైతు సంఘం డివిజన్ కార్యదర్శి సోమన్న, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి సుబ్బరాయుడు, రుద్రవరం మండల రైతు సంఘం కార్యదర్శి బాల నరసింహులు, ఏఐఎస్ఎఫ్, నంద్యాల టౌన్ కార్యదర్శి హరికృష్ణ సిపిఐ పార్టీ కార్యకర్తలు వెంకటేశ్వర్లు, చంద్ర ముని బాలవర్ధి, గోపాలు బాలన్న కాసిం మద్దయ్య మరియు గుంపరమందిన్నె గ్రామం రైతులు మహిళలు పాల్గొన్నారు.

# ఆక్సిజన్ జనరేషన్ ప్లాంట్ ను ప్రారంభించిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, నంద్యాల ఎంపీ, జిల్లా కలెక్టర్

కర్నూలు, డిసెంబర్ 13,( విభారె) :-రాష్ట్రంలో వైద్య రంగాన్ని బలోపేతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అన్నారు.సోమవారం డోన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో (డాక్టర్ రెడ్డి ఫౌండేషన్ కొలాబరేషన్ యాక్సెంచర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో దాదాపు 60 లక్షలు విలువచేసే మిషనరీ మరియు షెడ్డు నిర్మాణం కోసం కోవిడ్ నిధులు 18 లక్షలు) 330 లీటర్ల సామర్థ్యం కలిగిన పిఎస్ ఏ ఆక్సిజన్ ప్లాంట్ ను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, జిల్లా కలెక్టర్ పి కోటేశ్వర రావులతో కలిసి ప్రారంభించారు. అదే విధంగా డోన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో సౌత్ వేస్ మైనింగ్ లిమిటెడ్ ఎస్ డబ్ల్యూ ఎమ్ ఎల్ జేఎస్డబ్ల్యూ గ్రూప్ వారి సహకారంతో 5 లక్షల వ్యయంతో నిర్మించిన ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. అలాగే సీమాంక్ సెంటర్ లో 40 లక్షలు విలువచేసే ఆపరేషన్ థియేటర్ లో డెలివరీ, పీడియాట్రిక్ చిన్నపిల్లల కావలసిన మిషనరీ గదిని రిబ్బన్ కట్ చేసి లాంచనంగా ప్రారంభించారు.రాష్ట్ర ఆర్థిక

### రాష్ట్రంలో వైద్య రంగాన్ని బలోపేతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి లక్ష్యం

### ప్రజల ప్రాణాలను కాపాడడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

### రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ....కోవిడ్ మహమ్మారి బారినపడిన రోగులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు ప్రజల ప్రాణాలను కాపాడడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. కరోన రోగులకు ఆక్సిజన్ ఎలాంటి కొరత రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని...దీనిలో భాగంగానే ఆక్సిజన్ జనరేషన్ ప్లాంట్ ను ప్రారంభించినట్లు తెలిపారు. కరోనా బాధితులకు ఆక్సిజన్ ను అందించడంతో కోవిడ్ రోగులకు ఆక్సిజన్ కష్టాలు ఉండవన్నారు. డోన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో పి ఎస్ ఏ ప్లాంట్ నిర్మాణానికి కృషి చేసిన డాక్టర్ రెడ్డి ఫౌండేషన్ కొలాబరేషన్ యాక్సెంచర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారం మరువలేనిదని, అలాగే సౌత్ వేస్ మైనింగ్ లిమిటెడ్ ఎస్ డబ్ల్యూ ఎమ్ ఎల్ జేఎస్డబ్ల్యూ గ్రూప్ 5 లక్షల వ్యయంతో ఆర్ ఓ వాటర్ ప్లాంట్ నిర్మించడం చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా వారిని అభినందించి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శాలువాతో సన్మానం చేశారు.

# రికార్డులు సృష్టించడం బాలయ్యకే సాధ్యం

### పది రోజుల్లో 100 కోట్ల గ్రాస్. నందమూరి బిడ్డా మజాకా

### అఖండ విజయోత్సవ సభలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జయ నాగేశ్వర రెడ్డి

మంత్రాలయం డిసెంబర్ 13,( విభారె) : ఏ స్టేట్ అయినా సరే ,ఏ సెంటర్ అయినా సరే రికార్డుల ఊచకోత కోయాలన్న, రికార్డులు సృష్టించాలన్న, రికార్డులు తిరగ రాయాలన్నా ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు, విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారకరామారావు గారి తనయుడు, నటసింహం, బాక్సాఫీస్ ముద్దుబిడ్డ నందమూరి బాలకృష్ణకే సాధ్యమని ప్రపంచ వ్యాప్తంగా విడుదలై 10 రోజుల్లోనే వంద కోట్ల గ్రాస్ కలెక్షన్ చేసి అఖండ విజయం నమోదు చేసుకోవడం రికార్డుల కే రికార్డ్ అని మాజీ ఎమ్మెల్యే టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జయ నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు .బాక్సాఫీస్ బాద్షా బాలయ్య బాబు నటించిన అఖండ చిత్రం విడుదలైన 10 రోజుల్లో 100 కోట్లు కలెక్షన్ వసూలు చేసిన సందర్భంగా స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని శ్రీనివాస థియేటర్ యందు ఔఖీ బాలకృష్ణ అభిమానులు నిర్వహిస్తున్న విజయోత్సవ సభ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి కేక్ కట్ చేసి యన్టీఆర్ బాలకృష్ణ అభిమానులు, టిడిపి నాయకులు కార్యకర్తలతో సంబరాలు చేసుకొని అభిమానులతో కలిసి అఖండ సినిమాను వీక్షించారు.జయ నాగేశ్వరరెడ్డి అఖండ విజయోత్సవ సభకు రావడం అభిమానులకు, టిడిపి నాయకులు కార్యకర్తలకు జయనాగేశ్వరరెడ్డికి శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానించారు.యన్టీఆర్ , బాలకృష్ణ అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేయడంతో అభిమానులు సంబరాలు చేసుకున్నారు.

# భారతీ విద్యా సంస్థల పై రాయలసీమ యూనివర్సిటీకి ఫిర్యాదు

### బీసీ,ఎస్సి,ఎస్టీ,మైనార్టీ విద్యార్థి,యువజన సమాఖ్య సంఘాల నేతల

నంద్యాల డిసెంబర్ 13,( విభారె) :- రాయలసీమ యూనివర్సిటీ అధికారుల చెవులో పూలు పెడుతున్న భారతి విద్యాసంస్థల కీర్తి డిగ్రీ కళాశాలను సీజ్ చేయాలని రాయలసీమ యూనివర్సిటీ రిజిస్టర్ మధుసూదన్ వర్మ,రెక్టార్ సంజీవ రావు గారికి పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఏఐయస్ ఫ్ జిల్లా అధ్యక్షుడు ధనుంజయుడు,పీడియస్ యు జిల్లా సహాయ కార్యదర్శి యస్ యమ్ డి .రఫీ,బీసీ, ఎస్సి,ఎస్టీ,మైనార్టీ విద్యార్థి యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు శివకృష్ణ యాదవ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు విష్ణు,పీ వై యల్ జిల్లా నాయకుడు సోమశేఖర్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని భారతి విద్యాసంస్థల కీర్తి డిగ్రీ కళాశాల యాజమాన్యం రాయలసీమ యూనివర్సిటీ నిబంధనలకు తూట్లు పొడుస్తూ యూనివర్సిటీ అధికారుల చెవిలో పూలు పెట్టి ఇన్స్పెక్షన్ వచ్చినప్పుడు 5 కళాశాలకు సంబంధించి ఒకే బిల్డింగ్ చూపించి సైన్స్ విద్యార్థులకు అవసరమైన ల్యాబ్ లు లేకుండా,అర్హత కలిగిన అధ్యాపకులు లేకుండా,50%పిహెచ్ డి అధ్యాపకులు లేకుండా,అవసరమైన టాయిలెట్స్ లేకుండా,ఫైర్ సర్టిఫికెట్ లేకుండా కళాశాల నిర్వహిస్తూ విచ్చలవిడిగా ఫీజుల దోపిడీ చేస్తూ విద్యార్థులను మోసం చేస్తున్నారని సోమవారం నాడు అన్ని విద్యార్థి సంఘాలు -బీసీ, ఎస్సి,ఎస్టీ,మైనార్టీ విద్యార్థి యువజన సమాఖ్య సంఘాల ఆధ్వర్యంలో రాయలసీమ యూనివర్సిటీ రిజిస్టర్ మధుసూదన్ వర్మ,రెక్టార్ సంజీవ రావు గారికి పిర్యాదు చేసారు. రాయలసీమ యూనివర్సిటీ నామ్స్ తుంగలో తొక్కి,యూనివర్సిటీ అధికారుల చెవులో పూలు పెడుతున్న భారతి విద్యాసంస్థల కీర్తి డిగ్రీ కళాశాల గుర్తింపు రద్దు చేసి,సీజ్ చేయాలని వివిధ విధ్యార్థి సంఘాల -బీసీ, ఎస్సి,ఎస్టీ,మైనార్టీ విద్యార్థి యువజన సమాఖ్య సంఘాల నేతలు ధనుంజయుడు,రఫీ,శివకృష్ణ యాదవ్,విష్ణు,సోమశేఖర్ లు యూనివర్సిటీ అధికారులను డిమాండ్ చేశారు. -బీసీ, ఎస్సి,ఎస్టీ,మైనార్టీ విద్యార్థి యువజన సమాఖ్య సంఘాల నేతల పిర్యాదుకు స్పందించిన రాయలసీమ యూనివర్సిటీ రిజిస్టర్,రెక్టార్ లు వెంటనే విసి గారి దృష్టికి తీసుకెళ్లి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకుంటామని నాయకులకు హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు . తక్షణమే చర్యలు చేపట్టకపోతే విసి ఛాంబర్ ముట్టడిస్తామని సంఘాల నాయకులు యూనివర్సిటీ అధికారులను హెచ్చరించారు.

# అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారిన.. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల..

నందికొట్కూండిసెంబర్ 13,( విభారె) పగిద్యాల మండలం లో రోజురోజుకు తాగుబోతులకు దేవాలయాలు. పాఠశాలలు నిలయంగా మారాయి.. అందుకు ఉదాహరణ ఆదివారం రాత్రి నెహ్రూ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో తెలంగాణ అక్రమ మద్యం సేవించడానికి పాఠశాల ఆవరణంలో సువిశాలంగా ఏర్పడింది... పగిద్యాల మండలం తెలంగాణ అక్రమ మద్యం రవాణాకు. మరియు త్రాగడానికి దేవాలయాలు. పాఠశాలల ఆవరణంలో సువిశాలంగా మార్చుకుంటున్నారు.. నందికొట్కూరు ఆప్కారి శాఖ అధికారుల జాడ కనిపించడం లేదని.. తెలంగాణ మద్యం.. నందికొట్కూరు శ్రీశైలం బ్యాక్ వాటర్ పరివాహక ప్రాంతా గ్రామాలలో ఫోన్ చేస్తే చాలు తెలంగాణ మద్యం మొబైల్ క్యాంటీన్ తరహాలో అందించడం జరుగుతుందంటున్నారు... ఏది ఏమైనప్పటికీ కూడా శాతనకోట. మల్యాల. బిజినవేముల.. నాగటూరు. కొణిదేల. నెహ్రూ నగర్. ప్రాత కొండపాటూరు. సంకిరేణీ పల్లె..లక్ష్మాపురం. పగీద్యాల మండలం లోని ప్రతి గ్రామంలో తెలంగాణ మధ్యానికి అడ్డు అదుపు లేకుండా.... చాప కింద నీరులా.... ప్రవహిస్తుంది. ఈ మధ్యనే కొత్తగా బాధ్యతలు చేపట్టిన ముచ్చుమర్రి ఎస్ఐ గట్టి ప్రణాళికగా ఎలాంటి అక్రమ మద్యం.. నాటుసారా.. బెల్టుషాపులు నిర్వహించకుండా ఎప్పటికప్పుడు బెల్టు షాపు నిర్వహి తులకు గట్టి కౌన్సిలింగ్ ఇస్తున్నప్పటికీ కూడా మేము చేసే వ్యాపారం ఎవరికీ తెలియదు అన్న చందంగా మండలంలో అదేవిధంగా నందికొట్కూరు శ్రీశైలం బ్యాక్ వాటర్ పరివాహక ప్రాంతంలో మూడు పువ్వులు ఆరు కాయలు తెలంగాణ అక్రమ మద్యం ఏరులై పారుతుందని నియోజకవర్గంలోని మహిళా మణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. అదేవిధంగా కొంతమంది ప్రజా సంఘాల నాయకులు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు చర్యలు చేపడుతున్నారే తప్ప.. తెలంగాణ మద్యం.. అక్రమ నాటుసారాను అరి కట్టడం లేదని.. అక్రమమద్యం నాటుసారా కు సంబంధించిన ఉన్నత అధికారులు ఎక్కడ ఉన్నారో తెలియడం లేదని వారు అంటున్నారు.

# సియమ్. జగన్మోహన్ రెడ్డిని విమర్శించే అర్హత తిక్కారెడ్డికి లేదు

### ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి

మంత్రాలయం డిసెంబర్ 13,( విభారె): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని విమరించే అర్హత టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ తిక్కారెడ్డికి లేదని మంత్రాలయం నియోజకవర్గం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో ఫ్యాక్షన్ ను రూపు మాపింది ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డే అన్నారు. కోసిగి మండలం పెద్ద భూంపల్లి గ్రామంలో ప్రశాంతంగా జరగాల్సిన జాతరలో తిక్కారెడ్డి తన అనుచరులతో వెళ్లి చిచ్చు పెట్టి వైఎస్సార్సీపీ నాయకులను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసి దాడికి పాల్పడటంతో ప్రతిఘటించిన వైఎస్సార్సీపీ నాయకులు దాడి చేయడం జరిగిందని , తిక్కారెడ్డి పై దాడి చేయాల్సిన అవసరం వైఎస్సార్ సీపీ నాయకులకు లేదని పేర్కొన్నారు.. గతంలో కూడా ఎన్నికల ప్రచారం నిమిత్తం ఖగ్గల్ గ్రామంలో పై ఎమ్మెల్యే అనుచరులు దాడి చేస్తే తిక్కారెడ్డి గన్ మెన్ లను ఎందుకు సస్పెండ్ చేశారని ప్రశ్నించారు. తిక్కారెడ్డి ఎన్ని కుట్రలు పనిన్నా ప్రజలు వైఎస్సార్ సీపీ పక్షానే ఉంటారని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన



ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని కొనియాడారు. తిక్కారెడ్డి మాటలు నమ్మి నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ స్పందించడం విడ్డూరమని పూర్తి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే వారిని ప్రజలు నమ్ముతారని లేకపోతే వారికి ఉండే విలువలు కూడా కోల్పోతారని హెచ్చరించారు.

# ఏయ్ బిడ్డా.. పుష్ప లుక్ లో వార్నర్ దుమారం!

ఆస్ట్రేలియన్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ఇన్ స్టా సందడి గురించి తెలిసిందే. అతడు తెలుగు స్టార్లను ఇమ్మిటేట్ చేస్తూ చేసే వీడియోలు అంతర్జాలంలో ఎంతో వినోదాన్ని పంచుతున్నాయి. తాజాగా అతడు ఇన్ స్టాగ్రామ్ లో మరో ఉల్లాసకరమైన వీడియోను పోస్ట్ చేసాడు. ఆ వీడియోలో వార్నర్ .. అల్లు అర్జున్ ముఖాన్ని మార్ఫింగ్ చేసి భర్తీ చేసాడు. తరువాత ఇన్ స్టాగ్రామ్ లో వార్నర్ పోస్ట్ కు ప్రత్యుత్తరం ఇచ్చాడు విరాట్ కోహ్లీ.ఇటీవలే ఇంగ్లండ్ పై ఆస్ట్రేలియా యాషెస్ ఓపెనర్ ను గెలవడంలో సహాయపడిన డేవిడ్ వార్నర్ .. తీరిక సమయాన్ని మరోసారి సద్వినియోగం చేస్తూ.. అల్లు అర్జున్ డ్యాన్సింగులతో





మార్ఫింగ్ వీడియోను పోస్ట్ చేసారు. ఇది పుష్ప లో సాంగ్ బిట్. ఏయ్ బిడ్డ ఇది [illegible] అడ్డా ! అంటూ సాగే ఈ మాస్ సాంగ్ లో వార్నర్ ధమక్కులు కడుపుబ్బా [illegible]ండి మంచి స్పందన లభించింది [illegible]నుండి వార్నర్ సాధారణ సోషల్ [illegible]ంగ్ వీడియోలతో అతడు గొప్పగా [illegible]ండి ఒక ఆసక్తికర వ్యాఖ్య కూడా [illegible]వ్యాఖ్యతో పాటు నవ్వుల ఎమోజీని [illegible]లంలో వైరల్ గా మారింది. ఈ [illegible]న్ కూడా నవ్వుతున్న ఎమోజీలతో వ్యాఖ్యానించాడు. తాజా వీడియో పోస్ట్ భారత క్రికెట్ అభిమానుల్లో జోష్ ని పెంచింది. చాలా మంది అభిమానులు వార్నర్ ను ప్రశంసించారు.బ్రిస్బేన్ లోని గబ్బాలో జరిగిన యాషెస్ ఓపెనర్ లో వార్నర్ అద్భుతమైన ఫామ్ లో ఉన్నాడు. ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్ లో అతను 94 పరుగులను ఛేదించాడు. ఇది ఆతిథ్య జట్టు తొమ్మిది వికెట్ల తేడాతో గెలుపొందడంలో కీలకమైన ఇన్నింగ్స్ గా ప్రూవైంది. 35 ఏళ్ల అతను మొదటి గేమ్ లో అనేక దెబ్బలు తగిలిన తర్వాత సిరీస్ లోని రెండవ టెస్ట్ మ్యాచ్ కు దూరంగా ఉండవచ్చు. ముందు జాగ్రత్త తో అతను రెండో ఇన్నింగ్స్ లో బ్యాటింగ్ చేయలేదు. రెండవ మ్యాచ్ డిసెంబర్ 16 నుండి ప్రారంభం కానుంది. అడిలైడ్ ఓవల్ లో ఈ మ్యాచ్ జరుగుతుంది.




# విజయ్ దేవరకొండ మాట నన్ను మార్చేసింది

విజయ్ దేవరకొండ జోడీగా ప్రియాంక జవాల్కర్ తన ఫస్టు సినిమాను చేసింది. 'టాక్సీవాలా' సినిమాతో తెలుగు తెరకి పరిచయమైన ఈ అమ్మాయి మొదటి ప్రయత్నంలోనే భారీ విజయాన్ని అందుకుంది. దాంతో ఇక ఈ అమ్మాయి జోరు కొనసాగడం ఖాయమని అంతా అనుకున్నారు .. కానీ అలా జరగలేదు.నిదానమే ప్రధానమన్నట్టుగా ఆమె ఒక్కో సినిమాను చేసుకుంటూ వెళుతోంది. ఆమె నటించిన 'తిమ్మరుసు' .. 'ఎస్.ఆర్. కల్యాణ మంటపం' సినిమాలు ఇటీవల చాలా తక్కువ గ్యాపులో ప్రేక్షకుల ముందుకు వచ్చాయి.'తిమ్మరుసు' ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయినా 'ఎస్.ఆర్. కల్యాణ మంటపం' సినిమా మాత్రం విజయాన్ని సాధించింది. ఒక రకంగా ప్రియాంక జవాల్కర్ కి ఈ సినిమా ఉపశమనాన్ని కలిగించింది.ఆ తరువాత సినిమాగా 'గమనం' ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సుజనారావు దర్శకత్వం వహించిన ఈ సినిమా నిన్ననే థియేటర్లకు వచ్చింది. తాజా ఇంటర్వ్యూలో ఈ సినిమాతో పాటు అనేక విషయాలను గురించి ప్రియాంక జవాల్కర్ మాట్లాడింది. 'టాక్సీవాలా' చేసిన తరువాత అవకాశాలు వస్తుండేవి. ఆ సినిమా విడుదలైన తరువాత ఇంకా మంచి అవకాశాలు వస్తాయని ఆగాను.సాధారణంగా హీరోయిన్స్ ఎవరైనా చకచకా సినిమాలు చేసుకుంటూ వెళ్లిపోతుంటారు. ఎందుకంటే హీరోయిన్స్ కి ఇండస్ట్రీ ఇచ్చే టైమ్ చాలా తక్కువ. అందువలన సాధ్యమైనంత తక్కువ సమయంలో ఎక్కువ సినిమాలు చేయాలనే ఆలోచనలో ఉంటారు.మొదట్లో నేను కూడా అలాగే ఆలోచించే దానిని. ఫలానా ఫలానా హీరోలతో సినిమాలు చేసేయాలి. వాళ్ల సినిమాలకి నేను ఇంతవరకూ సైన్ చేయలేదే అని టెన్షన్ పడేదానిని. అదే విషయాన్ని నేను విజయ్ దేవరకొండతో అన్నాను. అప్పుడు నాతో విజయ్ దేవరకొండ ఒక మాట అన్నాడు."ఏ సినిమాకైనా కథనే హీరో. ఈ హీరోతో .. ఆ హీరోతో కాదు మంచి కథలో చేయాలని అనుకో. అందుకోసం గట్టిగా ప్రయత్నించు" అని చెప్పాడు. ఆ మాటలు నాపై బాగా ప్రభావం చూపించాయి.అప్పటి నుంచి కథలకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నాను. నాకు నచ్చిన కథలను చేసుకుంటూ వెళుతున్నాను. 'గమనం' కథ కూడా నాకు బాగా నచ్చింది. ఆ సినిమాలోని 'జారా' పాత్ర అంటే నాకు చాలా ఇష్టం. ఇప్పుడున్న హీరోయిన్స్ లో నా రోల్ మోడల్ తాప్సీ. బాలీవుడ్ కి వెళ్లి తాను ఏమిటనేది నిరూపించుకుంది" అంటూ చెప్పుకొచ్చింది.



# అతడికి ఇప్పుడు 18, 19 కాదు.. 24.. 28 ఏళ్లకు ఆడిస్తారా? వన్డే జట్టులోకి తీసుకోండి!



రుతురాజ్ గైక్వాడ్.. ఈ పేరే ఒక సంచలనం.. ఐపీఎల్-2021లో అత్యధిక పరుగులు(635) సాధించి ఆరెంజ్ క్యాప్ దక్కించుకున్న ఈ యువ ఆటగాడు.. విజయ్ హజారే ట్రోఫీలోనూ అదరగొడుతున్నాడు. దేశవాళీ వన్డే టోర్నీలో ఇప్పటికే మూడు శతకాలు బాది సత్తా చాటాడు రుతురాజ్. మహారాష్ట్ర కెప్టెన్‌గా జట్టును ముందుండి నడిపిస్తున్నాడు. ఈ నేపథ్యంలో టీమిండియా దిగ్గజం దిలీప్ వెంగసర్కార్ రుతురాజ్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. దక్షిణాఫ్రికా పర్యటన నేపథ్యంలో వన్డే సిరీస్‌కు రుతురాజ్‌ను ఎంపిక చేయాలని సూచించాడు.ఈ మేరకు టైమ్స్ ఆఫ్ ఇండియాతో దిలీప్ వెంగసర్కార్ మాట్లాడుతూ... "మూడో స్థానంలో అతడు బ్యాటింగ్ చేయగలడు. తనను కచ్చితంగా జట్టులోకి తీసుకోవాలి. రుతురాజ్ వయసు పద్దెనిమిదో.. పందొమ్మిదో కాదు.. తనకు ఇప్పుడు 24 ఏళ్లు. ఇదే సరైన సమయం. ఒకవేళ 28 ఏళ్ల వయసులో అతడిని జట్టులోకి ఎంపిక చేసినా పెద్దగా ఫలితం ఉండబోదు కదా!" అని చెప్పుకొచ్చాడు. వయసు రీత్యా చూసినా, ఫామ్ పరంగా చూసినా రుతురాజ్ ఎంపికకు ఇదే సరైన సమయమని అభిప్రాయపడ్డాడు.కాగా రుతురాజ్ గైక్వాడ్ విజయ్ హజారే ట్రోఫీలో ఇప్పటి వరకు 4 ఇన్నింగ్స్‌లో 435 పరుగులు చేశాడు. ఇక ఐపీఎల్‌లో చెన్నై సూపర్‌కింగ్స్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్న ఈ యువ ఓపెనర్‌ను ఐపీఎల్ మెగా వేలంలో నేపథ్యంలో ఆ జట్టు రిటైన్ చేసుకున్న సంగతి తెలిసిందే.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190